WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 09 జూన్ 2025

సంపుటి: 16 | సంచిక: 161
పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.




## హైదరాబాద్‌కు చేరుకున్న ప్రభాకర్ రావు

**సిట్ విచారణకు హాజరయ్యే అవకాశం**
**ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు ముమ్మరం**

తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏ1, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఎట్టకేలకు హైదరాబాద్‌కు చేరుకున్నారు. అమెరికా నుంచి ద

మిగతా 2 లో..



## రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడులు

**మాస్కోపైనే డ్రోన్లతో వరుస దాడులు**
**రెండు విమానాశ్రయాల మూసివేత**

ఉక్రెయిన్ ఆదివారం ఏకంగా రష్యా రాజధాని మాస్కోపైనే డ్రోన్లతో దాడి చేసింది. ఈ కారణంగా నగరంలోని రెండు కీలక విమానాశ్రయాలను మూసివేయాల్సి వచ్చింది. భద్రత దృష్ట్యా వునుకోవో, దొమొడేదేవో విమానాశ్రయాల్లో విమానాలను

మిగతా 2 లో..



# కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం..

- విస్తరణలో సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత
- ఎస్సీ మాల, ఎస్సీ మాదిగ, బీసీల నుంచి కేబినెట్‌లోకి
- ప్రమాణ స్వీకారం చేసిన లక్ష్మణ్, వివేక్, శ్రీహరి
- ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ అభినందనలు



తెలంగాణ కేబినెట్‌లో ముగ్గురు మంత్రులు చేరారు. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ఆదివారం రాజ్‌భవన్‌లో మధ్యాహ్నం 12.19 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తూ, సీఎం రేవంత్ తన టీమ్‌ను విస్తరిస్తున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన మంత్రుల్లో లక్ష్మణ్, వివేక్, శ్రీహరి ఉన్నారు. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు. ఇదిలా ఉ ఒడగా, తెలంగాణ కేబినెట్ విస్తరణలో సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత కల్పించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎస్సీ మాల, ఎస్సీ మాదిగ, బీసీ ముదిరాజ్ సామాజిక వర్గాల నుంచి కేబినెట్‌లోకి గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరికి చోటు కల్పించారు. వివేక్, లక్ష్మణ్ చేరికతో కేబినెట్‌లో దళిత మంత్రుల సంఖ్య నాలుగుకి చేరుతుంది. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఏడుగురు బీసీల్లో ముగ్గురికి మంత్రి పదవులు దక్కినట్లయింది. ఇక శాసన సభలో ఉప సభాపతి బాధ్యతలు రామచంద్రు నాయక్ స్వీకరించారు. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖతోపాటు కేబినెట్‌లోకి వాకిటి శ్రీహరి కూడా చేరారు. ఎస్టీ లంబాడాలకు డిప్యూటీ స్పీకర్ పదవి లభిస్తోంది. డోర్నకల్ నుంచి తొలిసారి గెలిచిన రామచంద్రునాయక్‌కి

మిగతా 2 లో..

## దత్తన్న అజాత శత్రువు..

- వాజ్ పేయికి ఉన్న గౌరవం ఆయన సొంతం
- నా స్కూల్ బీజేపీ, టీడీపీలో కాలేజీ
- ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద చేస్తున్నా..
- రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- ఘనంగా బండారు దత్తాత్రేయ పుస్తకావిష్కరణ




హైదరాబాద్ లో శిల్పకళా వేదికలో.. గవర్నర్ బండారు దత్తాత్రేయ .. "ప్రజల కథే.. నా ఆత్మకథ" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ క్రమంలో .. బండారు దత్తాత్రేయ సాధారణ కార్యకర్త నుంచి ఒక గవర్నర్ గా ఎదిగిన విధానం గురించి రేవంత్ రెడ్డి తనదైన స్టైల్ లో ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. బండారు దత్తాత్రేయ ప్రజల మనిషి, అజాత శత్రువు అనడంతో ఏమాత్రం సందేహంలేదన్నారు.దత్తన్నను అటల్ బీహారీ వాజ్ పేయ్ తో పోల్చారు. వాజ్ పేయ్ జీ అంటే ఏవిధంగా అందరు గౌరవిస్తారో.. దత్తన్నను కూడా పార్టీలకతీతంగా అందరు గౌరవిస్తారన్నారు. ఆయన ప్రతి ఏట నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నేతలు.. ఒకే వేదికమీదకు వచ్చేలా ఎన్నోఏళ్ల నుంచి దత్తన్న ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని..

మిగతా 2 లో..

## ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా అల్కరాజ్!

- ఫ్రెంచ్ ఓపెన్ 2025 టైటిల్ సొంతం
- వన్ జానిక్ సిన్నర్‌పై ఐదు సెట్ల థ్రిల్లర్‌లో విక్టరీ



టెన్నిస్ అభిమానులకు కనుల పండుగలా సాగిన ఫ్రెంచ్ ఓపెన్ 2025 పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో స్పెయిన్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ చారిత్రక విజయాన్ని అందుకున్నాడు. ఆదివారం జరిగిన హోరాహోరీ తుది పోరులో వరల్డ్ నంబర్ వన్ ఆటగాడు జానిక్ సిన్నర్‌పై అల్కరాజ్ అద్భుతమైన పోరాట పటిమ కనబరిచి, ఐదు సెట్ల మారథాన్ మ్యాచ్‌లో గెలుపొందాడు. ఈ విజయంతో అల్కరాజ్ తన కెరీర్‌లో ఐదవ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను ముద్దాడాడు. టెన్నిస్ చరిత్రలో చిరస్మరణీయ ఫైనల్స్‌లో ఒకటిగా ఈ మ్యాచ్ నిలిచిపోతుందని క్రీడా విశ్లేషకులు

మిగతా 2 లో..

## గల్లంతైన ఆరుగురు జల సమాధి

**మృతదేహాలను ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, పోలీసులు**
**పెళ్లి ఇంట్లో అలముకున్న ఊహించని విషాదం**

గోదావరిలో ఈతకు వెళ్లి గల్లంతైన ఆరుగురు జల సమాధి అయ్యారు. శనివారం(జూన్ 07) సాయంత్రం గల్లంతైన వారి మృతదేహాలను ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, పోలీసులు నిర్విరామంగా శ్రమించి వెలికి తీశారు. సరదా కోసం వెళ్లి విగతజీవులుగా మారిన చూసి, మృతుల కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పెళ్లి ఇంట్లో ఊహించని

మిగతా 3 లో..

## లాస్ ఏంజెలెస్‌లో ఉద్రిక్తత

- ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ దాడులతో ఉద్రిక్తతలు
- అల్లర్లను అణిచివేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక
- 2000 మంది సైనికుల మోహరింపు



ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ దాడుల కారణంగా గత కొన్ని రోజులుగా అట్టుడుకుతున్న లాస్ ఏంజెలెస్‌లో 'అల్లరి మూకలను అణిచివేస్తామని' అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. అయితే, కాలిఫోర్నియా నేషనల్ గార్డ్‌ను ఫెడరల్ ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవడం, నగరానికి 2,000 మంది సైనికులను పంపడం హింసను ప్రేరేపించడానికి పన్నిన రాజకీయ స్టంట్ అని కాలిఫోర్నియా గవర్నర్ గేవిన్ న్యూసమ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

మిగతా 2 లో..

## మళ్లీ అగ్నిగుండంగా మారిన మణిపూర్

**రాజధాని ఇంఫాల్‌లో ఘర్షణలు**

మణిపూర్ మళ్లీ అగ్నిగుండంగా మారింది. గత కొన్నిరోజులుగా నివురు గప్పిన నిప్పులా ఉన్న మణిపూర్‌లో మళ్లీ హింస చేలరేగింది. మైతీ తెగకు చెందిన నాయకుల అరెస్ట్‌తో రాజధాని ఇంఫాల్‌లో ఘర్షణ చోటు చేసుకుంది.

మిగతా 3 లో..



## ముద్రా రుణాలు లక్షలాది మంది కలల సాకారం

- మన నారీ శక్తి శక్తివంతం చేయడంపై దృష్టి
- ఉజ్వల యోజన ద్వారా అనేక ఇళ్లకు ఫ్రీ సిలిండర్స్
- మహిళా సాధికారతపై ప్రధాని మోదీ



గత 11 సంవత్సరాలుగా.. దేశంలో మహిళల హోదా, సాధికారతను దగ్గర నుంచి చూసింది. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో మొదలైన ఈ సంక్షేమ చర్యలు.. ఇప్పుడు యావత్ దేశమంతా ఉద్యమంగా, దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలను కేంద్రబిందువుగా ఉంచే విప్లవంగా మారింది. ఈ విధానం మహిళా అభివృద్ధి నుంచి మహిళా నేతృత్వంలోని అభివృద్ధిగా మారింది. మహిళలను లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా, నాయకులుగా, ఆవిష్కర్తలుగా, నిర్ణయాధికారులుగా సాధికారత కల్పిస్తోంది. ఇదిలా ఉంటే మహిళా సాధికారతపై ప్రధాని మోదీ తాజాగా ట్వీట్ చేశారు. 'గత 11 సంవత్సరాలుగా, ఎన్డీఏ ప్రభుత్వం మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని పునర్నిర్వచించింది. స్వచ్ఛ భారత్ ద్వారా గౌరవాన్ని నిర్ధారించడం నుంచి జన్‌ధన్ ఖాతాల ద్వారా ఆర్థిక చేరిక వరకు వివిధ కార్యక్రమాలు,

మిగతా 3 లో..

## ఆగని దోపిడీ

### తెరపైకి సన్నబియ్యం మాఫియా ...!!

- సిండికేట్‌గా మారిన రేషన్ డీలర్లు..
- బినామీల గుప్పిట్లో షాపులు ..!!
- నిద్రావస్థలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు..
- సర్కార్ లక్ష్యానికి తూట్లు ..
- గుజరాత్ ఫ్యామిలి పైనే అనుమానాలు ..!!



మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం జూన్ 8:
పౌర సరఫరాల శాఖ తరఫున పనిచేస్తున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు చీకటి వ్యాపారస్తులతో చేతులు కలపడం తో వీరి వ్యాపారం ఏదేచ్ఛగా కొనసాగుతుంది ఫలితంగా ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా సబ్సిడీపై అమ్మించేవారు, ఈసారి అదే షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నారు . మొదటి రెండు నెలల పాటు లబ్ధిదారులు ఎంతో సంతోషంగా సన్నబియ్యాన్ని ఇంటికి తీసుకెళ్లారు. ఆ తర్వాత సన్నబియ్యానికి డిమాండ్ రావడంతో రేషన్ షాప్ డీలర్లు కుమ్మక్కై సిండికేట్ గా మారారు. స్టాక్

మిగతా 3 లో..

**ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. చౌక ధర దుకాణాలు మెజారిటీ షాపులు బినామీల గుప్పెట్లో ఉన్నాయి. పేదలకు దక్కాల్సిన సబ్సిడీ బియ్యం పక్కదారి పడుతుంది. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పంపిణీ చేస్తుంటే వీటిలో కూడా బియ్యం మాఫియా ఎంటర్ అవ్వడంతో పాత దందా పునరావృతమైంది. రేషన్ బియ్యాన్ని ఏ విధంగానైన అక్రమ పద్ధతిలో అమ్ముకుకోవాలని దళారుల ఆశలు మళ్లీ స్కెచ్ లు వేస్తున్నారు. గత 30, 40 సంవత్సరాల నుండి బ్లాక్ దందాకు అలవాటు పడ్డ గుజరాత్ చెందిన ఓ కుటుంబం మహబూబ్ నగర్ లో ఉంటు దందాలు చేస్తున్నారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరి కనుసన్న లోనే సన్న బియ్యం కూడా పక్కదారి పడుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.**

## ముగిసిన ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు

**నివాళులర్పించి కన్నీటిపర్యంతమైన కేసీఆర్**
**పాడె మోసిన కేటీఆర్, హరీశ్ రావు**

గుండెపోటుతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ కన్నుమూసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య ముగిశాయి. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంతిమ సంస్కారాల్ని నిర్వహించారు. తుది వీడ్కోలుకు తరలివచ్చిన వివిధ పార్టీల నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు నివాళు లర్పించారు.

మిగతా 3 లో..



# సంపాదకీయం

## జ్ఞానోదయం కలగడం లేదు

ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా....ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శత్రువుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కొతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరిక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులును మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. ఇటీవల ఆర్థిక నగరం ముంబయి ముంపునకు గురైంది. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణంగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

## లాస్ ఏంజెలెస్‌లో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

"కాలిఫోర్నియా గవర్నర్ గేవిన్ న్యూస్కమ్, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్‌కు తమ పనులు చేతకాకపోతే అప్పుడు ఫెడరల్ ప్రభుత్వం రంగంలోకి దిగి అల్లర్లు, దోపిడీదారుల సమస్యను పరిష్కరించాల్సిన విధంగా పరిష్కరిస్తుంది!" అని ట్రంప్ హెచ్చరించారు. దీనిపై గవర్నర్ న్యూసమ్ కూడా అంతే తీవ్రంగా స్పందించారు. ఫెడరల్ ప్రభుత్వం



కాలిఫోర్నియా నేషనల్ గార్డ్‌ను తమ నియంత్రణలోకి తీసుకుని, 2,000 మంది సైనికులను లాస్ ఏంజెలెస్‌లో మోహరించడం ప్రమాదకరమని, రాజకీయ ప్రేరేపిత చర్య అని ఆరోపించారు. "క్షేత్రస్థాయిలో పోలీసుల కొరత లేకపోయినా ఫెడరల్ ప్రభుత్వం ఇలా చేయడం కేవలం ప్రదర్శన కోసమే. వారికి ఆ అవకాశం ఇవ్వకండి. హింసను ఎప్పుడూ ఆశ్రయించవద్దు. శాంతియుతంగా మీ గళం వినిపించండి" అని న్యూసమ్ 'ఎక్స్' ద్వారా ప్రజలకు పిలుపునిచ్చారు. ఫెడరల్ ప్రభుత్వ చర్య ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేలా ఉందని, ఇది ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తుందని గవర్నర్ న్యూసమ్ అంతకుముందు హెచ్చరించారు. "లాస్ ఏంజెలెస్ అధికారులకు అవసరమైన వెంటనే పోలీసు సహాయం అందుబాటులో ఉంది. మేము నగరం, కౌంటీ అధికారులతో నిరంతర సమన్వయంతో ఉన్నాం. ప్రస్తుతం తీర్చలేని అవసరం ఏదీ లేదు. నేషనల్ గార్డ్ ఇప్పటివరకు లాస్ ఏంజెలెస్‌కు అద్భుతంగా సేవలు అందించింది. ఇది తప్పుడు చర్య, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఫెడరల్ ప్రభుత్వం అస్తవ్యస్తంగా ఇమిగ్రేషన్ తనిఖీలు నిర్వహిస్తోందని, ఈ నేపథ్యంలో లాస్ ఏంజెలెస్ హైవేలపై శాంతి భద్రతలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు సీహెచ్‌పీ (కాలిఫోర్నియా హైవే పెట్రోల్) బలగాలను మోహరిస్తోందని న్యూసమ్ తెలిపారు. "ఫెడరల్ ఇమిగ్రేషన్ దాడులకు సాయం చేయడం వారి పని కాదు. ఫెడరల్ ప్రభుత్వం ఉద్రిక్తతలను పెంచడానికి గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఏ నాగరిక దేశం ఇలా ప్రవర్తించదు" అని ఆయన విమర్శించారు. లాస్ ఏంజెలెస్‌లోని అనేక ప్రాంతాల్లో పత్రాలు లేని నివాసితులను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున చేపట్టిన ఇమిగ్రేషన్ దాడులకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ దాడులు జాతి వివక్షతో కూడుకున్నవని, అనవసరంగా దూకుడుగా వ్యవహరిస్తున్నారని పౌర హక్కుల సంఘాలు, వలసదారుల మద్దతుదారులు తీవ్రంగా ఖండించారు. ఫెడరల్ ఏజెంట్లతో జరిగిన ఘర్షణల్లో పలువురు గాయపడినట్లు వార్తలు వస్తుండగా, డజన్ల కొద్దీ నిరసనకారులను అరెస్టు చేశారు. నగరంలో పోలీసు బలగాల కొరత లేదని, ఫెడరల్ జోక్యం అనవసరమని, రెచ్చగొట్టేదిగా ఉందని స్థానిక అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం..

మొదటిపేజీ తరువాయి..

డిప్యూటీ స్పీకర్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఎస్టీ ఆదివాసీ నుంచి ఇప్పటికే మంత్రిగా సీతక్క కేబినెట్‌లో ఉన్నారు. అయితే ఈసారి విస్తరణలో రెడ్లకు చోటు దక్కలేదు. కాగా తొలిసారి గెలిచిన ఆ ఎమ్మెల్యే ఆశలు ఫలించాయి. ఇన్నాళ్లు ఊరించిన అమాత్య పదవి ఎట్టకేలకు వరించింది. సామాజిక సమీకరణాలు కూర్పు నాటి సర్పంచ్‌ను కేబినెట్ మంత్రి వరించింది. తోటి ఎమ్మెల్యేలు, మంత్రులు కేబినెట్‌లో చోటు దక్కనుందని చెప్పినప్పటికీ, నెలల తరబడి ఎదురు చూపులు తప్పలేదు. ఏది ఏమైనా ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కడంతో ఆ ఎమ్మెల్యే ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. సామాజిక సమీకరణాల కూర్పే లక్ష్యంగా తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగుతోంది. కొత్తగా ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించింది. అయితే ఇందులో బీసీ సామాజిక వర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కేబినెట్ బెర్త్ వరించింది. రాష్ట్రంలోనే బలమైన ముదిరాజ్ సామాజికవర్గం నుంచి గెలిచిన వాకిటి శ్రీహరి.. తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ముదిరాజు సామాజికవర్గం నుంచి గెలిచిన ఒక్కగానొక్క ఎమ్మెల్యే కావడం ఆయనకు వరంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా బీసీల్లో ముదిరాజ్ సామాజికవర్గం చాలా బలంగా ఉ ంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అయితే ప్రజాప్రతినిధుల విజయావకాశాలను డిసైడ్ చేసే స్థాయిలో ఉన్నారు. దీంతో ఆ సామాజిక వర్గానికి కేబినెట్‌లో చోటు కల్పించడం తప్పనిసరిగా మారింది. అయితే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి కేబినెట్‌లో మంత్రి పదవి కోసం పెద్దగా ఆశలు పెట్టుకోలేదు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. కానీ విస్తరణలో మాత్రం మంత్రి పదవి కోసం భారీ ఆశలు పెట్టుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల వేళ మక్తల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచార సభ నిర్వహించిన సందర్భంగా ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే ముదిరాజ్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే శ్రీహరిని మంత్రిని చేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆశీస్సులు వాకిటి శ్రీహరికి మెండుగా ఉన్నాయి. మరోవైపు మంత్రివర్గంలో స్థానం దక్కడంపై ధర్మపురి కాంగ్రెస్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. ఆదివారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో స్థానం దక్కడం సంతోషంగా ఉందంటూ హర్షం వ్యక్తం చేశారు. ఇది జీవితంలో మరిచిపోలేని రోజుగా భావిస్తున్నానని.. తన లాంటి సామాన్య కార్యకర్తకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వడం అదృష్టం అన్నారు. సీఎం రేవంత్ సారథ్యంలో అన్ని వర్గాలకు అవకాశాలు దక్కుతున్నాయని చెప్పారు.. మాదిగ సామాజికవర్గం తరపున కాంగ్రెస్ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అడ్లూరి లక్ష్మణ్. మరోవైపు కాంగ్రెస్ పార్టీ దిగ్గజ నేతల్లో కాకా వెంకటస్వామి కుమారుడు గడ్డం వివేక్ ఒకరు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఏడుసార్లు ఎంపీగా, మూడుసార్లు కేంద్ర మంత్రిగా పనిచేశారు వెంకటస్వామి. ఆయన కుమారుడు వివేక్ ప్రస్తుతం చెన్నూరు ఎమ్మెల్యేగా వివేక్ సేవలు అందిస్తున్నారు. %వీదీదీూ% చదివిన నేత విశాఖ ఇండస్ట్రీస్ ను స్థాపించారు. ఓ మీడియా సంస్థను ఆయన రన్ చేస్తున్నారు. 15వ లోక్‌సభలో మాజీ పార్లమెంటు సభ్యుడు . పెద్దపల్లి ఎంపీగా సేవలందించారు. బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేసి, హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ నుండి ఎం.బి.బి.ఎస్. డిగ్రీని పొందారు. ్ల జి. సరోజను వివాహం చేసుకున్నారు, వివేక్ కుమారుడు వంశీ కృష్ణ ఉన్నారు. వంశీ 2023లో వివేక్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వంశీకృష్ణ పెద్దపల్లి ఎంపీగా విజయం సాధించారు. 2023లో మంచిర్యాల జిల్లా, చెన్నూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గతంలో పెద్దపల్లి నియోజకవర్గం నుండి 15వ లోక్‌సభకు (2009%-%2014) ఎన్నికయ్యారు. తన తండ్రి కాకా తర్వాత బొగ్గు, ఉక్కు కమిటీలలో పనిచేశారు. తెలంగాణ ప్రభుత్వానికి అంతర్రాష్ట్ర సంబంధాల కోసం మాజీ సలహాదారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు, ఆంధ్రప్రదేశ్ విభజన కోసం తన ఎంపీ పదవిని పదవిని త్యాగం చేసి. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన నేత.

ఇటీవలి విజయాలు: 2023 ఎన్నికల తర్వాత 15 రోజుల్లోనే సింగరేణి కాలరీస్‌లో స్థానిక ఉపాధికి ప్రాధాన్యత ఇవ్వడం కోసం ప్రయత్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించినట్లుగా తన ప్రచార వాగ్దానాన్ని నెరవేర్చారు. విశాఖ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, సామాజిక సేవ, సమాజ సాధికారత కోసం రూ.100 కోట్లకు పైగా వెచ్చించారు. వివేక్ సోదరుడు గెడ్డం వినోద్ ఎమ్మెల్యేగా ఉన్నారు. వివేక్ కాంగ్రెస్ నుంచి మొదలుపెట్టి బీఆర్ఎస్, బీజేపీలలో చేరి.. చివరికి 2023లో తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు.

చెన్నూరు ఎమ్మెల్యేగా నెగ్గిన ఆయన తెలంగాణ మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో తన కుటుంబం స్థాపించిన కళాశాలకు సహకారం అందిస్తున్నారు. ఏటా 5,000 మందికి పైగా నిరుపేద విద్యార్థులకు విరాళాలు లేకుండా విద్యను అందిస్తున్నారు. పూర్వ విద్యార్థులలో %ఖూూ, ఖ్రూ% అధికారులు, ఇతర ప్రముఖులు ఉన్నారు. 2024లో "మాలల సింహగర్జన సభ" నిర్వహించారు. దళితుల హక్కులు, రిజర్వేషన్లు, ఆత్మగౌరవం కోసం నినదించే విజయవంతమైన ర్యాలీ ఇది. లక్షలాది మంది మద్దతుదారులు హాజరై సామాజిక సమానత్వం పట్ల తమ నిబద్ధతను బలోపేతం చేశారు. వీ6 న్యూస్ తెలుగు ఛానల్ ద్వారా ఉ ద్యమ సమయంలో తెలంగాణ గొంతు వినిపించేలా చేశారు. ఆ తరువాత వెలుగు న్యూస్ డైలీ న్యూస్ పేపర్ 2018లో తీసుకొచ్చారు. 2017 లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమితుడయ్యారు.






## దత్తన్న అజాత శత్రువు..

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణను తీసుకుని రావడంతో అలయ్ బలయ్ ఎంతో కీలక పాత్ర పోషించిదన్నారు. ఆయన జీవితం ఒక తెరచిన పుస్తకం వంటిదన్నారు. ఎంత ఉన్నత స్థానంలో ఎదిగిన కూడా.. గల్లీలో పాన్ షాపు ఓపెనింగ్ కు కూడా దత్తన్న వెళ్తారని రేవంత్ అన్నాడు. జంటనగరాల్లో ఏదైన సమస్యలు వస్తే.. అప్పట్లో పీజేఆర్.. దత్తన్న లను ముందుగా ప్రజలు గుర్తు చేసుకుంటారన్నారు. అదేవిధంగా దత్తన్న జీవితంలో ఎన్ని పదవులు అధిష్టించిన ప్రజలకు మాత్రం దూరం కాలేదన్నారు. ఈ క్రమంలో దత్తన్న గతంలో ఎంపీగా ఉన్నప్పుడు.. టెలిఫోన్ లైన్ కోసం , రైల్వే, గ్యాస్ సిలిండర్, తిరుమలు దర్శనం కోసం ప్రత్యేకంగా ఇచ్చిన లెటర్లను గురించి రేవంత్ మాట్లాడారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. వారికోసం తపిస్తున్న నేతల్లో బండారు దత్తాత్రేయ ముందు వరసలో ఉంటారని సీఎం రేవంత్ దత్తన్నతో ఉన్న అనుబంధాన్ని అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ఒడిషా గవర్నర్ హరిబాబు, త్రిపుర గవర్నర్ ఇంద్రాసేనా రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ మంత్రులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తన స్కూల్ బీజేపీ అని, కాలేజీ టీడీపీ అని, జాబ్ చేస్తుంది రాహుల్ గాంధీ దగ్గర అంటూ మాట్లాడిన మాటలు ప్రస్తుతం రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి



## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపప్రసాదం పంపిణీ

### ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్

ఏటా మృగశిర కార్తె రోజు ప్రారంభించే చేపప్రసాదం పంపిణీ కార్యక్రమం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బత్తిని కుటుంబం అస్తమా రోగులకు చేప ప్రసాదాన్ని అందించింది. దాదాపు 170 ఏండ్లకు పైబడి నిస్వార్థంగా చేపప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న బత్తిని కుటుంబాన్ని పద్మశ్రీ అవార్డుకు సిఫారసు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చేపప్రసాదాన్ని తీసుకుంటే అస్తమా తగ్గిపోతుందని తరతరాలుగా ప్రజల ప్రగాఢ విశ్వాసం. అందులో భాగంగానే ఏటా మృగశిర కార్తె రోజున హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బత్తిని సోదరులు ఈ చేప ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ హాజరై ప్రారంభించారు. ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూ ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. చేప ప్రసాదం కోసం వచ్చిన వారికోసం 42 క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. 13 కౌంటర్ల ద్వారా 2 రోజుల పాటు బత్తిని కుటుంబం చేపమందు పంపిణీ చేయనుంది. దేశ నలుమూలల నుంచి ప్రజలు వస్తారన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు కల్పించారు. 70 సీసీ కెమెరాలతో నిరంతర నిఘాను అధికారులు ఏర్పాటు చేశారు. చేపప్రసాదం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం లక్ష చేపపిల్లలను సిద్ధం చేసింది. ప్రజల రావడానికి అనుకూలంగా రవాణా సౌకర్యాలను కల్పించింది. గతంలో తనకు అస్తమా ఉండేదని చేపప్రసాదాన్ని తీసుకోవడం వల్ల ఆ సమస్యకు స్వస్తి పలికానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బత్తిని కుటుంబం చేపప్రసాదాన్ని అందించింది. నిస్వార్థంగా బత్తిని కుటుంబం చేస్తున్న సేవకు పద్మశ్రీ గుర్తింపునకు సైతం రాష్ట్ర ప్రభుత్వం తరఫున సిఫారసు చేస్తామని మంత్రి పొన్నం అన్నారు. చేప ప్రసాదం పంపిణీలో అపశ్రుతి చోటు చేసుకుంది. ప్రసాదం తీసుకునేందుకు క్యూలైన్‌లో నిలబడిన మెదక్ జిల్లాకు చెందిన ఓ వృద్ధుడు గుండెపోటుతో మృతి చెందాడు.



## రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడులు

మొదటిపేజీ తరువాయి..

నిలిపివేసినట్లు రష్యా పౌరవిమానయాన సంస్థ రోసావియత్సియా తెలిపింది. మరోవైపు రాత్రి సమయంలో మాస్కో వైపు దూసుకు వస్తున్న డ్రోన్లలో తొమ్మిదింటిని రష్యా వాయు సేన కూల్చివేసిందని మేయర్ సెర్గెల్ సొబ్యానిన్ తెలిపారు. డ్రోన్ల శిథిలాలు పడే చోటికి అత్యవసర సేవల వాహనాలను పంపించినట్లు చెప్పారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగలేదని చెప్పారు. తులా రీజియన్‌లో ఉన్న అజోట్ రసాయనాల కర్మాగారంపై కూడా ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసింది. ఈ కారణంగా కొద్ది సేపు మంటలు వ్యాపించాయి. ఇద్దరు గాయపడ్డారు. కులుగ రీజియన్‌లో ఏడు ఉ క్రెయిన్ డ్రోన్లను ధ్వంసం చేసినట్టు అక్కడి గవర్నర్ తెలిపారు. ఇవన్నీ మాస్కో నగరానికి సమీపంలో ఉ న్న రీజియన్లు కావడం గమనార్హం. ఈ దాడులపై ఉ క్రెయిన్ ఇంతవరకు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

## హైదరాబాద్‌కు చేరుకున్న ప్రభాకర్ రావు

మొదటిపేజీ తరువాయి..

ఆదివారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. జూన్ 9న సిట్ ఎదుట విచారణకు హాజరయ్యే అవకాశం సైతం ఉంది.లుకౌట్ నోటీసులు ఉండటంతో విచారణ అధికారులకు సమాచారం అదింది. క్లియరెన్స్ రావడంతో ఇమ్మిగ్రేషన్ ప్రాసెస్ చేశారు. 15 నెలల తర్వాత స్వదేశానికి తిరిగొచ్చారు ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు. అమెరికా నుంచి రావడానికి అవసరమైన ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్ జారీ కావడంతో ఆయన హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. గత ఏడాది మార్చి 10న ప్రభాకర్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు కాగా, మార్చి 11న అమెరికాకు వెళ్లి, ఇన్ని రోజులు అక్కడే ఉ న్నారు.కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రభాకర్ రావు పాస్‌పోర్టు రద్దు చేసింది. అతడు భారత్‌కు తిరిగొచ్చేందుకు ట్రావెల్ డాక్యుమెంట్ జారీ, లేక పాస్ పోర్ట్ తిరిగివ్వాలని కోర్టు ఆదేశించింది. ప్రభాకర్ రావు దాఖలు చేసుకున్న పిటిషన్‌ను జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ బి.వి నాగరత్నల బెంచ్ విచారించింది. పాస్‌పోర్టు లేక సంబంధిత అనుమతి పత్రం అందిన 3 రోజుల్లో భారత్‌కు తిరిగి వస్తానని ప్రభాకర్ రావు కోర్టుకు రాతపూర్వక హామీ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఆగస్టు 5కు వాయిదా వేశారు.

## ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా అల్కరాజ్!

మొదటిపేజీ తరువాయి..

అభిప్రాయపడుతున్నారు. దాదాపు ఐదు గంటల 29 నిమిషాల పాటు సాగిన ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో 22 ఏళ్ల అల్కరాజ్, సిన్నర్‌పై 4-6, 6-7 (4-7), 6-4, 7-6 (7-3), 7-6 (10-2) తేడాతో విజయం సాధించాడు. ఓటమి అంచున నిలిచినప్పటికీ అల్కరాజ్ చూపిన పట్టుదల, నైపుణ్యం అసాధారణం. ముఖ్యంగా తొలి రెండు సెట్లు కోల్పోయిన తర్వాత కూడా అతను మానసిక స్థైర్యాన్ని కోల్పోకుండా ఆడిన తీరు ప్రశంసనీయం. ఈ మ్యాచ్‌కు ముందు, తొలి రెండు సెట్లు ఓడిపోయిన తర్వాత గ్రాండ్‌స్లామ్ మ్యాచ్ గెలవని (0-8 రికార్డు) అల్కరాజ్, ఈసారి ఆ రికార్డును తిరగరాశాడు. మరోవైపు, తొలి రెండు సెట్లు గెలిచిన తర్వాత సిన్నర్ వరుసగా 39 గ్రాండ్‌స్లామ్ మ్యాచ్‌లలో గెలుపొందగా, ఈసారి ఆ విజయపరంపరకు అల్కరాజ్ బ్రేక్ వేశాడు. మ్యాచ్‌లో నాలుగో సెట్ అత్యంత కీలకంగా మారింది. ఈ సెట్‌లో సిన్నర్ మూడు ఛాంపియన్‌షిప్ పాయింట్లను దక్కించుకున్నప్పటికీ, అల్కరాజ్ వాటిని కాపాడుకుని సెట్‌ను టైబ్రేక్‌కు తీసుకెళ్లి గెలిచాడు. ఇక నిర్ణయాత్మక ఐదో సెట్‌లో ఇరువురు ఆటగాళ్లు హోరాహోరీగా తలపడ్డారు. సిన్నర్ 6-5 ఆధిక్యంలో ఉన్న సమయంలో అల్కరాజ్ 12వ గేమ్‌లో ఒత్తిడిని జయించి



టైబ్రేక్‌కు దారితీశాడు. ఆపై ఫస్ట్-టు-10 టైబ్రేక్‌ను 10-2 తేడాతో సునాయాసంగా గెలుచుకుని టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. అల్కరాజ్ ఆడిన అద్భుతమైన షాట్లతో మ్యాచ్ ముగిసింది. ఈ విజయంతో అల్కరాజ్ వరుసగా రెండోసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. అంతేకాకుండా 22 సంవత్సరాల 34 రోజుల వయసులో ఐదు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన మూడో పిన్న వయస్కుడిగా ఓపెన్ ఎరాలో రికార్డు సృష్టించాడు. ఇక, అల్కరాజ్ విజయంపై టెన్నిస్ ప్రపంచం ప్రశంసల వర్షం కురిపించింది. రాఫెల్ నాదల్, బిల్లీ జీన్ కింగ్ వంటి దిగ్గజాలు అభినందనలు తెలిపారు. కాగా, ఈ పరాజయంతో సిన్నర్ తన నాలుగో గ్రాండ్‌స్లామ్ టైటిల్, వరుసగా మూడో మేజర్ టైటిల్ గెలిచే అవకాశాన్ని కోల్పోయాడు.

## దేశవ్యాప్తంగా 6,133 కొవిడ్ యాక్టివ్ కేసులు

### విపరీతంగా పెరిగిపోతున్న కేసులు

దేశంలో కరోనా కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 6000 మార్కును దాటింది. గత 48 గంటల్లోనే 769 కొత్త కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 65 మంది మరణించినట్లు ఆదివారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆరోగ్య శాఖ విడదల చేసిన తాజా డేటా ప్రకారం, కేరళలోనే అత్యధికంగా కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. ఆ తర్వాత గుజరాత్, బంగాల్, దిల్లీలో కేసులు ఎక్కవగా ఉ న్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యాక్టివ్ కొవిడ్ కేసుల సంఖ్య 6,133లకు చేరింది. గత 24 గంటల్లోనే కొవిడ్ కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ప్రస్తుతం కేరళలో అత్యధికంగా 1950, గుజరాత్ 822, బంగాల్ 693, దిల్లీ 686, మహారాష్ట్ర 595 కేసులు నమోదయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో



81, తెలంగాణలో 10 కొవిడ్ కేసులు నమోదయ్యాయి. కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలోనే అన్ని రాష్ట్రాల్లో వైద్య సౌకర్యాల తనిఖీ కోసం మాక్ డ్రిల్ నిర్వహించాలని అన్ని రాష్ట్రాలకు సూచించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా ఆక్సిజన్, ఐసోలేషన్ వార్డులు, వెంటిలేటర్లు, అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించింది.ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై అంచనా వేసేందుకు జూన్ 2,3 తేదీల్లో హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సునీతా శర్మ అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కొవిడ్ కేసులు పెరుగుతున్న కారణంగా పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని చర్యలను తీసుకుంటున్నమని డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ సునీత శర్మ పేర్కొన్నారు. విపత్తు నిర్వహణ సెల్, అత్యవసర నిర్వహణ ప్రతిస్పందన సెల్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ , ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ , దిల్లోలోని కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులు, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమయంలో పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని చర్యలను తీసుకుంటున్నమని వారు పేర్కొన్నారు.

## కాళేశ్వరం విచారణ..

### నేడు హాజరుకానున్న హరీష్ రావు


కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై న్యాయ విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట నీటిపారుదలశాఖ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నేడు హాజరు కానున్నారు. హైదరాబాద్లోని బీఆర్కే భవన్లో ఉన్న కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ ముందుకు ఉదయం 11 గంటలకు హరీశ్రావు, రానున్నారు. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగిన, అన్నారం. సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది విచారణ కమిషను నియమించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు పలువురు అధికారులు, విశ్రాంత అధికారులను విచారించిన కమిషన్ నాటి ప్రభుత్వంలో కీలకమైన కేసీఆర్, హరీశ్రావు, ఈటల రాజేందర్లను విచారణకు హాజరు కావాలని ఇటీవల నోటీసులు జారీ చేసింది. తాజాగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ను కమిషన్ విచారించింది. 11న మాజీ సీఎం కేసీఆర్ హాజరు కావాల్సి ఉంది. సోమవారం హరీశ్రావు విచారణకు హాజరుకానున్న నేపథ్యంలో కమిషన్ కార్యాలయం ప్రాంతంలో బందోబస్తు పటిష్టం చేశారు.

# ఆగని దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

పాయింట్ల వద్ద నుంచి లారీలను మాయం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. ఏ షాపుకు ఎంత అలాటు చేసింద్రు ఎంత పంపిణీ జరిగింది నిజంగా లబ్ధిదారులకు సన్న బియ్యం



తీసుకుని వెళ్లారా డీలర్లు పక్కన పెట్టారా అనే విషయాలు తెలుసుకోకుండా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా అనే విషయము ఇప్పుడు బహిరంగంగా చర్చనీయ అంశం అయ్యింది. గతంలో 10 శాతం లబ్ధిదారులకు బియ్యం ఇచ్చి 90 శాతం పక్కదారి పట్టించి దళారులు లబ్ధి పొందారు. ఇప్పుడు సన్న బియ్యం ఇస్తుండడంతో మాఫియా ఆట కొద్ది మేరకు తోక ముడిచినట్లు అయింది. ఎక్కువ సంఖ్యలో లబ్ధిదారులు తీసుకెళ్తుండడంతో రేషన్ షాప్ డీలర్లలో నిరాశ నీ స్పృహ నెలకుంది. అయితే ఈనెల మూడు నెలలకు సంబంధించి ఒకేసారి సన్న బియ్యం ఇస్తుండడంతో లబ్ధిదారులకు పోటీపడి తీసుకెళ్తున్నారు. కొంతమంది రేషన్ డీలర్లు మాత్రం ఎక్కువ డబ్బులు ఆశ చూపి సన్నబియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ఇదిలా ఉండగా మహబూబ్ నగర్ జిల్లాలో దేవరకద్ర, మహబూబ్ నగర్ ,జడ్చర్ల ఎమ్ ఎల్ ఎస్ పాయింట్లు ఉన్నాయి వీటి ద్వారానే 15వేల 512 మెట్రిక్ టన్నుల బియ్యం రవాణా జరుగుతుంది. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ప్రతి నెల 8500 మెట్రిక్ టన్నులు, దేవరకద్ర కు 2700 మెట్రిక్ టన్నులు, జడ్చర్లకు 4200 మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ జరుగుతుంది. జిల్లావ్యాప్తంగా 8 లక్షల 58 వేల 24 మంది లబ్ధిదారులు ఉన్నారు. మొత్తం రేషన్ షాప్ ల సంఖ్య 506 ఉ ంది. అయితే కొత్తగా దరఖాస్తు చేసుకున్న 982 రేషన్ కార్డులు కలిపి, 40 వేల 204 కుటుంబాలు సబ్సిడీ బియ్యం అందుకుంటున్నాయి. ఇదిలా ఉండగా సన్న బియ్యం అక్రమ దందాలో మహబూబ్ నగర్ కు చెందిన ఓ రేషన్ షాప్ డీలర్ వ్యాపారవేత్త కీలకంగా వ్యవహరిస్తున్నారు ఆయన ద్వారానే అన్ని షాపులు ఎలా నడుచుకోవాలో అలా నడుచుకుంటున్నాయి. సన్నబియ్యాన్ని ఎంత ధర కొనాలి ఎంత ధరకు అమ్మాలి ఎప్పుడు ఇవ్వాలి ఎక్కడ ఎక్కడ ఇవ్వాలి ఎంత ఇవ్వాలి ఇవన్నీటిని నిర్ణయించేది గుజరాతి కుటుంబానికి చెందిన వారే మహబూబ్ నగర్ లో నివాసం ఉంటున్న కుటుంబానికి బాధ్యత అప్పజెప్పడంతో సన్న బియ్యం అక్రమ రవాణా మరోసారి విజృంభించనుందని స్థానికులు ఆందోళన గురవుతున్నారు. మొత్తం మహబూబ్ నగర్ జిల్లాలో జిల్లా పౌర సరఫరాల శాఖ తరపున 9 మంది డిప్యూటీ తాసిల్దారులు ఇన్ఫోసిమెంట్ అధికారులుగా పనిచేస్తున్న సన్నబియ్యం బ్లాక్ మార్కెటింగ్ ను ఆపడంలో వీరి పని తీరు సున్న అని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి స్పందించి సన్నబియ్యం నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు . రేషన్ షాప్ లో బినామీల తో నడుపుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని,వారి ఆటలు కట్టించేలా చర్యలు తీసుకుంటే బావుంటుందని పలువురు అంటున్నారు.

### పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ వివరణ

మహబూబ్ నగర్ లో జరుగుతున్న సన్నబియ్యం అక్రమ దందా విషయం తమకు ఫిర్యాదు రాలేదు.



రేషన్ షాప్ డీలర్లు సిండికేట్ గా మారి బియ్యాన్ని పక్క దారి పట్టిస్తున్న విషయంపై స్పష్టత లేదు. పౌరసరఫరాల శాఖ తరపున విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తాసిల్దార్లు స్థాయి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం. అక్రమాలకు పాల్పడ్డ రేషన్ల డీలర్ల పై చర్యలు తప్పవు. పేదలు కూడా డబ్బులకు కక్కుర్తి పడి సబ్సిడీ బియ్యాన్ని అమ్ముకోరాదు . అలా అమ్ముకున్న వారి రేషన్ కార్డులు రద్దు చేస్తాం. ప్రతి పౌరుడు ఎక్కడ అవినీతి జరిగిన తమ దృష్టి కి తీసుకొని వస్తే ఆ తప్పు చేస్తున్న డీలర్ షాపు పై చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

## గల్లంతైన ఆరుగురు జల సమాధి

మొదటిపేజీ తరువాయి..

విషాదం అలముకుంది.. రెండు గ్రామాలలో రోదనలు మిన్నంటాయి.ఈ విషాద సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగింది. అంబటిపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో రెండు రోజుల క్రితం పెళ్లి వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో బంధువులు అంతా కలిసి సరదాగా గడిపారు. శనివారం సాయంత్రం ఏడుగురు చిన్నారులు మేడిగడ్డ బ్యారేజ్ చూడడానికి వెళ్లారు. అక్కడ గోదావరిలో ఈతకు వెళ్లి లోతు గమనించ కుండా అందులో మునిగిపోయారు. అలా ఒకరి వెంట మరొకరు మొత్తం ఆరుగురు గల్లంతయ్యారు. ఒడ్డున ఉన్న బాలుడు పరుగులు పెడుతూ వెళ్లి సమీపంలో ఉన్న వారికి సమాచారం అందించాడు. అక్కడికి చేరుకున్న వారంతా వారిని కాపాడేందుకు ప్రయత్నం చేశారు. కానీ ఫలితం దక్కలేదు. అప్పటికే వారంతా గల్లంతయ్యారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు స్థానిక గజ ఈతగాళ్ళ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం %ూణ=ఖీ% సిబ్బంది అక్కడికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.. ఈ క్రమంలో గల్లంతైన ఆరుగురి మృతదేహాలను సహాయక బృందాలు వెలికి తీశాయి. మృతులు మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామానికి చెందిన రక్షిత్, సాగర్, శివమనోజ్, మహాముత్తారంకు చెందిన రాహుల్, మధుసూదన్, రాంచరణ్ గా గుర్తించారు. ఈతకు వెళ్లి అంతా జల సమాది అయ్యారు. మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మహదేవాపూర్ ఆస్పత్రికి తరలించారు. పోస్టు మార్టం అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు డెడ్ బాడీస్ అప్పగించారు.పెళ్లి వేడుక జరిగిన రెండు రోజులకే ఆ ఇంట్లో రోదనలు మిన్నంటాయి. మృతుల తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితుల ఆర్తనాధాలతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు విచారం వ్యక్తం చేశారు. మీ మృతుల కుటుంబసభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు.

## మళ్లీ అగ్నిగుండంగా మారిన మణిపూర్

మొదటిపేజీ తరువాయి..

అరెస్టులకు వ్యతిరేకంగా మైతేయ్ సముదాయం పెద్ద ఎత్తున నిరసనలకు దిగింది.గత సంవత్సరం చెలరేగిన జాతుల మధ్య రగిలిన ఘర్షణలు, హింసాయుత ఘటనల నుంచి రాష్ట్రం ఇంకా పూర్తిగా కోలుకోకముందే మళ్లీ మణిపూర్‌లో హింస రాజుకుంది. మైతీ తెగ రాడికల్ గ్రూప్ అరమ్‌బాయ్ తెన్గోల్–%ూూ%కి చెందిన ప్రముఖ నాయకుడు కనన్ సింగ్ సహ ఐదుగురు నాయకులను అరెస్ట్ చేయడంతో రాజధాని ఇంఫాల్ హింసాత్మకంగా మారింది. మైతీ తెగ యువకులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. పలు ప్రాంతాల్లో టైర్లను తగులబెట్టి నిరసన తెలిపారు. నిరసనకారులు తమ నాయకులను వెంటనే విడుదల చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకుంటామంటూ కొందరు యువకులు పెట్రోల్ పోసుకుని బెదిరింపులకు దిగారు. ఆందోళనకారుల దాడుల్లో వాహనాలు ధ్వంసం అయ్యాయి. 2024 ఫిబ్రవరిలో పోలీస్ సూపరింటెండెంట్ మోయిరంగ్థెం అమిత్ ఇంటిపై దాడి, ఒక సీనియర్ పోలీస్ అధికారి కిడ్నాప్‌లో కనన్ సింగ్ ప్రధాన నిందితుడుగా ఉన్నాడు. ఆ సమయంలో కనన్ సింగ్ రాష్ట్ర పోలీస్ కమాండో యూనిట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లో నిర్లక్ష్యం కారణంగా అప్పట్లో కనన్ సింగ్‌ను సస్పెండ్ చేశారు. ఆ తర్వాత కనన్ సింగ్ ఏటీలో నాయకుడిగా మారారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భద్రతా దళాలతో ఆందోళనకారులు ఘర్షణ పడ్డారు. ఖురాయ్ లామ్‌లాండ్ జిల్లాలో ఆందోళనకారులు ఓ బస్సును తగులబెట్టారు. క్వాకెయితెల్ ప్రాంతంలో కాల్పులు శబ్దం విన్పించింది. అయితే కాల్పులు ఎవరు జరిపారన్నది వెల్లడికాలేదు. అరెస్టయిన తమ నాయకుడిని రాష్ట్రం బయటకు తీసుకుపోతున్నారని భావించి ఇంఫాల్ ఎయిర్‌పోర్ట్ రోడ్‌పై పడుకుని బ్లాక్ చేశారు. ఆందోళనకారులపై భద్రతా దళాలు టియర్ గ్యాస్ షెల్ ప్రయోగించాయి. లాఠీ చార్జీలో ఒకరు చనిపోయారు.మణిపూర్‌లోని బిష్ణుపూర్ జిల్లాలో కర్ఫ్యూ విధించారు. ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, తౌబల్, కాక్చింగ్ జిల్లాల్లో 144 సెక్షన్ విధించి అదనపు బలగాలను మోహరించారు. ఆందోళనల నేపథ్యంలో ఈ ఐదు జిల్లాల్లో ఐదురోజులపాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందిప్రభుత్వం. మరోవైపు 10రోజుల పాటు బంద్ పాటించాలని అరమ్‌బాయ్ తెన్గోల్–%ూూ% గ్రూప్ పిలుపునిచ్చింది.2023 మే నుంచి మణిపూర్‌లో మైతీలు, 'కుకి–జో' తెగల మధ్య చోటుచేసుకున్న హింసాయుత ఘటనల్లో 260 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలకు సంబంధించి కేసులో అరమ్‌బాయ్ తెన్గోల్–%ూూ%కి చెందిన నేతలను అరెస్ట్ చేయడంతో మళ్లీ రాష్ట్రంలో హింస ప్రజ్వరిల్లింది. అరమ్‌బాయ్ తెన్గోల్–%ూూ% గ్రూప్ మైతీ సంస్కృతి పరిరక్షణకోసం ఏర్పాటై అనంతరం రాడికల్ గ్రూప్‌గా మారింది. ఇటీవల ఈ గ్రూప్ గవర్నర్‌తో చర్చలు జరిపింది. కొంతమంది గ్రూప్ సభ్యులు ఆయుధాలు వీడి సరెండర్ అయ్యారు.మణిపూర్ అల్లర్లపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. రాష్ట్రం రెండేళ్లుగా హింసాయుతమైంది. ప్రజలు హింస, హత్య, అత్యాచారాలకు గురవుతున్నారు. ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. హింసాయుత ఘటనల్లో వందలాది చనిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. రాష్ట్రపతి పాలన సాగిస్తున్నప్పటికీ, మణిపూర్ లో శాంతి పునరుద్ధరించబడకపోవడానికి కారణం ఏమిటి? ప్రధాని మోదీ మణిపూర్‌ను ఎందుకు వెళ్లలేదు? దేశ ప్రజలకు శాంతి భద్రతలను నిర్ధారించడం ప్రధానమంత్రి బాధ్యత. దీని నుండి వెనక్కి తగ్గడం అంటే బాధ్యత నుండి తప్పుకోవడమే అని ట్వీట్ చేశారు.

## ముద్రా రుణాలు లక్షలాది మంది

# కలల సాకారం



మొదటిపేజీ తరువాయి..

మన నారీ శక్తిని శక్తివంతం చేయడంపై దృష్టి సారించాయి. ఉజ్వల యోజన ద్వారా అనేక ఇళ్లకు ఫ్రీ సిలిండర్స్ అందాయి. ముద్రా రుణాలు లక్షలాది మంది మహిళా వ్యవస్థాపకులు తమ కలలను సాకారం చేసుకోవడానికి వీలు కల్పించాయి.



ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో మహిళల పేరుతో ఇళ్ళు.. బేటీ బచావో బేటీ పఢావో ఆడపిల్లలను రక్షించడానికి జాతీయ ఉ ద్యమాన్ని రగిలించింది. మన తల్లులు, సోదరీమణులు, కుమార్తెలు ప్రతి అడుగులోనూ ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన సమయాలను చూశారు. కానీ నేడు వారు అభివృద్ధి చెందిన భారతదేశ సంకల్పంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, విద్య నుంచి వ్యాపారం వరకు ప్రతి రంగంలోనూ ఉదాహరణలుగా నిలుస్తున్నారు. గత 11 సంవత్సరాలలో మన నారీ శక్తి విజయాలు దేశ ప్రజలను గర్వపడేలా చేస్తాయి' అంటూ ఆయన ట్వీట్ చేసి ఓ వీడియోను నెటిజన్లతో పంచుకున్నారు.బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు మహిళలకు సాధికారత కల్పించడానికి ఎన్డీఏ ప్రభుత్వం జీవితచక్ర ఆధారిత వ్యూహాన్ని అవలంబించింది, చట్టపరమైన రక్షణలు, సామాజిక పథకాలు, ఆర్థిక ప్రాప్యత, విద్యను మిళితం చేసింది. బేటీ బచావో బేటీ పఢావో, మిషన్ శక్తి, నారీ శక్తి వందన్ అధినియం వంటి కార్యక్రమాలు మహిళలు ఎదగడానికి, నాయకత్వం వహించడానికి అనుకూలమైన వాతావరణాలను సృష్టించాయి. నేడు మహిళలు పాలన, రక్షణ, వ్యవస్థాపకతలో మాత్రమే పాల్గొనడం లేదు.. వారు దానిని నడిపిస్తున్నారు.మహిళా సాధికారతకు కీలకమైన అంశం ఆరోగ్యం. రూ. 1.81 లక్షల కోట్లతో కూడిన మిషన్ పోషన్ 2.0. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, కౌమారదశ బాలికలు, పిల్లలకు పోషకాహారం, ఆరోగ్యాన్ని సమగ్రపరిచింది. పోషన్ ట్రాకర్ వంటి డిజిటల్ ఆవిష్కరణలతో, ప్రభుత్వం పోషకాహార లోపాన్ని పరిష్కరించడంలో రియల్ టైం ట్రాకింగ్ పర్యవేక్షిస్తుంది. మెరుగైన ప్రారంభ విద్య, సంరక్షణను అందించడానికి సాక్ష్యం అంగన్‌వాడీ కార్యక్రమం కింద వేలాది అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేశారు. జనని సురక్ష యోజన, సుమాన్, జనని శిశు సురక్ష కార్యక్రమం వంటి కార్యక్రమాలు లక్షలాది మంది మహిళలు నాణ్యమైన ప్రసూతి, నవజాత శిశువుల సంరక్షణను పొందడంలో సహాయపడ్డాయి, ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో పారిశుధ్యం, గృహనిర్మాణం, పరిశుభ్రమైన శక్తి స్వచ్ఛ భారత్ మిషన్ కింద 12 కోట్లకుపైగా మరుగుదొడ్లను నిర్మించడం.. జల్ జీవన్ మిషన్ కింద 15.6 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటి కనెక్షన్లను నిర్ధారించడం వరకు, గతంలో మహిళల గౌరవం, భద్రతను హరించే రోజువారీ సవాళ్లను మోదీ ప్రభుత్వం పరిష్కరించింది.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గ్రామీణ ద్వారా, 2.75 కోట్ల మంది లబ్ధిదారులలో 73 శాతం మంది మహిళలే. ఉజ్వల యోజన 10 కోట్లకు పైగా %ూూ+% కనెక్షన్లను అందించింది, పొగతో కూడిన వంటశాలల ఆరోగ్య ప్రమాదాల నుంచి మహిళలను విముక్తి చేసింది. వారి కుటుంబాలకు ఆరోగ్యకరమైన ఎంపికలు చేసుకోవడానికి వారికి అధికారం ఇచ్చింది.పాఠశాలల్లో బాలికల నమోదు గణనీయంగా పెరిగింది. జనన సమయంలో లింగ నిష్పత్తి కూడా 2014–15లో 918 నుంచి 2023–24లో 930కి మెరుగుపడింది. ఇటీవల దశాబ్దం పూర్తి చేసుకున్న సుకన్య సమృద్ధి యోజన 4.2 కోట్లకు పైగా కుటుంబాలు తమ కుమార్తెల భవిష్యత్తును సురక్షితంగా ఉ ంచడంలో సహాయపడింది. ప్రధాన మంత్రి ముద్ర యోజన వంటి పథకాల ద్వారా ఆర్థిక సాధికారత గణనీయమైన పురోగతిని సాధించింది. ఇక్కడ 52 కోట్లకు పైగా రుణ ఖాతాలలో 68 శాతం మహిళలకు మంజూరు చేయబడ్డాయి. స్టాండ్–అప్ ఇండియా కింద, మంజూరు చేయబడిన రుణాలలో 83 శాతం మహిళా వ్యవస్థాపకులకు చేరాయి. అదే సమయంలో, దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, లఖ్పతి దీదీ చొరవ ద్వారా 1.48 కోట్లకు పైగా గ్రామీణ మహిళలు సంవత్సరానికి కనీసం రూ. 1 లక్ష సంపాదించడానికి వీలు కల్పించింది. మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు, మిషన్ శక్తి కార్యక్రమం వన్ స్టాప్ సెంటర్లు, మహిళా హెల్ప్‌లైన్‌లు, కార్యాలయ వేధింపుల ఫిర్యాదుల కోసం షీ–బాక్స్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా మహిళల భద్రతను నిర్ధారిస్తుంది.

ఈ సేవల ద్వారా 10 లక్షలకు పైగా మహిళలు సహాయం పొందారు.

చట్టపరమైన సంస్కరణలు మహిళలకు బలమైన రక్షణ, హక్కులను కూడా ఇచ్చాయి. ఆర్టికల్ 35%ూూ% రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో ట్రిపుల్ తలాక్ రద్దు, చట్టబద్ధమైన వివాహ వయస్సును 21 సంవత్సరాలకు పెంచడం, 26 వారాల ప్రసూతి సెలవు, సమాన ఆస్తి హక్కులు అన్నీ మహిళలకు చట్టబద్ధంగా, సామాజికంగా సాధికారత కల్పించే మైలురాయి మార్పులు తీసుకొచ్చాం. రక్షణ, విజ్ఞాన శాస్త్రంలో కూడా మహిళలు అనేక విజయాలు సాధించారు. సాయుధ దళాలలో శాశ్వత కమిషన్లు, సైనిక్ పాఠశాలల్లో ప్రవేశాలు, మహిళా %చీణూ% క్యాడెట్ల మొదటి బ్యాచ్ గ్రాడ్యుయేషన్‌తో, రక్షణ రంగం మహిళలకు విస్తృతంగా అవకాశాలు తెచ్చిపెట్టాయి. సైన్స్‌లో, చంద్రయాన్–3 మిషన్‌లో భారతీయ మహిళలు ముందంజలో ఉన్నారు. %ూజువీ% రంగాలలో మహిళా గ్రాడ్యుయేట్లలో దేశం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ముందుంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లను రిజర్వ్ చేసే నారీ శక్తి వందన్ అధినియం, రాజకీయ సాధికారత కోసం ఒక కొత్త రాజ్యాంగ యుగాన్ని సూచిస్తుంది.

## ముగిసిన ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

# అంత్యక్రియలు



మొదటిపేజీ తరువాయి..

ఎర్రవల్లి నుంచి మాదాపూర్‌లోని గోపినాథ్ నివాసానికి వచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాగంటి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోపినాథ్ భౌ తికకాయాన్ని చూసి కన్నీరు పెట్టుకున్నారు. అక్కడే ఉన్న గోపినాథ్ కుమారుడిని దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. గోపినాథ్ అకాల మరణం తీవ్రంగా కలిచివేసిందన్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాగంటి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మాగంటి మృతి పట్ల బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సంతాపం తెలిపారు.ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి సహా ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు మాగంటికి నివాళులర్పించారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత అంతిమయాత్రగా తీసుకొచ్చిన మాగంటి భౌతిక కాయానికి రాయదుర్గంలోని మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలో పాల్గొన్న కేటీఆర్, హరీశ్‌రావు పాడె మోశారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన అంతిమ సంస్కారాల్లో తండ్రి చితికి కుమారుడు వాత్సల్య నిప్పటించారు. కుటుంబసభ్యులు, బంధువులు, పార్టీ నేతలు, కార్యకర్తల అశ్రునయనాల మధ్య మాగంటికి తుది వీడ్కోలు పలికారు. ఈనెల 5న గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తుదిశ్వాస విడిచారు. గుండెపోటుతో ఉదయం 5.45 నిమిషాలకు కన్నుమూశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు గెలుపొందిన గోపీనాథ్ మరణ వార్తతో మాదాపూర్‌లోని స్వగృహానికి వచ్చిన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, కార్యకర్తలు గోపినాథ్ పార్థివ దేహానికి నివాళు లర్పించారు.



## లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవిలో చోటు కల్పించకపోవడం దారుణం

### గిరిజన చైతన్య వేదిక –ఓయూ జాక్ చైర్మన్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కరాటే రాజు నాయక్

సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 8

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న లంబాడీ సామాజిక వర్గాన్ని మంత్రి వర్గంలో స్థాన%శీ% కల్పించకపోవడం లంబాడీలను



అవమానించడమే అవుతుందని ఓయూ జేఏసీ నాయకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కరాటే రాజు నాయక్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ లంబాడీలను కాంగ్రెస్ పార్టీ చాలా చిన్న చూపు చూస్తుందని మండిపడ్డపడ్డారు. గిరిజనులకు లంబాడి సామాజిక వర్గానికి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యంగా సమైక్య ఆంధ్రలో తెలంగాణ ప్రజలకు ఏరకంగా అయితే ద్వితీయ శ్రేణి పౌరులు గా చూశారో ఈ రోజు కాంగ్రెసు పాలనలో రేవంత్ రెడ్డి లంబాడీ సామజిక వర్గాన్ని తృతీయా శ్రేణి పౌరులుగా చూస్తున్నారన్నారు ..ముఖ్యంగా లంబాడీల ఓట్లు తోనే ముఖ్యమంత్రి సీటు ఎక్కి లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం దారుణమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడి గిరిజన చైతన్య వేదిక ఓయూ జాక్ చైర్మన్ డాక్టర్ కరాటే రాజు నాయక్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. లంబాడీలను ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత లంబాడీలను తృతీయ శ్రేణిగా పౌరులుగా చూస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న లంబాడి సామాజిక వర్గాన్ని ఈరోజు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం లంబాడీలకు అవమానం చేసినట్లే కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లంబాడి సామాజిక వర్గానికి చెందినటువంటి ఎమ్మెల్యేలు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేసి పార్టీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్నటువంటి లంబాడి సామాజికవర్గాన్ని మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం లంబాడి సామాజిక వర్గాన్ని అవమానం చేసినట్టే, డిప్యూటీ స్పీకర్ పదవీ చేతికి ఆరో వేళ్ళు లాంటిది గిరిజనులకు మంత్రి పదవి భిక్ష కాది అది హక్కు అన్నారు.కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకుని అందరూ సమానమనే సామజిక న్యాయం కాంగ్రెస్ తో సాధ్యమని చెప్పి తెలంగాణ లో అత్యదిక జనాభా ఉన్న లంబాడీలకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీకి గిరిజన సమాజం లంబాడి సమాజం ప్రశ్నిస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ హటావో లంబాడీలను బచావో కాంగ్రెస్ పార్టీ హటావో బంజారా బచావో రేవంత్ రెడ్డి హటావ్ బంజారా జాతి బచావో నినాదంతో భవిష్యత్తు కాలంలో కార్యక్రమాలు చేపడతామన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయకపోతే తాండాలలో తండా పొలిమేరలో కూడా దాటనివ్వమని హెచ్చరిస్తా ఉన్నామన్నారు. గిరిజన ప్రజల పైన ప్రేమ ఉంటే ఆ పార్టీ పదవులకు వెంటనే రాజీనామా చేయాలని, ఎమ్మెల్యేలకు కార్పొరేషన్ చైర్మన్ లకు ఎమ్మెల్సీ పదవీకి ఎంపీ పదవులకు రాజీనామా చేసి గిరిజన సమాజంలోకి ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. మీరు రాజీనామా చేయకపోతే మిమ్మల్ని కచ్చితంగా ప్రజాక్షేత్రంలో బొంద పెడుతాం అని హెచ్చరిస్తున్నాం, గిరిజనులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకొస్తే తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు అనేక ఇబ్బందులు కల్పిస్తూ అవమానాల గురిచేస్తూ ఎక్కడ చూసినా గిరిజనుల పైన దాడులు గిరిజన భూములు లాక్కోవడం గిరిజనుల పైన అత్యాచారం చేయడం జరుగుతుందన్నారు. గిరిజన రైతులను జిల్లాలో పెట్టడం గిరిజన ఉద్యోగులపై కక్ష సాధింపు చేయడం గిరిజన నిరుద్యోగులను జైల్లో పెట్టడం ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నిస్తున్నా మన్నారు.కాంగ్రెస్ పార్టీ కుట్రలను గిరిజన సమాజం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న రెండు సార్లు లంబాడీల కు మంత్రి పదవులు ఇచ్చి లంబాడీలకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు.

## అత్యాధునిక హంగులతో సిద్ధమైన ఎల్ ఏ గార్డెన్

### ప్రత్యేక పూజలు నిర్వహించిన కుటుంబ సభ్యులు

ఖానాపురం ,జూన్ 8 ( సాక్ష్యం న్యూస్) :

వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో అత్యాధునిక హంగులతో పూర్తి చేసుకున్న లక్ష్మి ఆంజనేయ గార్డెన్(ఎల్





.ఏ గార్డెన్ ) ప్రొ.జంపుల అంజనేయులు - భాగ్యలక్ష్మి ,దయాకర్ శీరిష ,తాళ్ళ శిల్ప- రజినీకాంత్ (యుఎస్ ఏ ) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొ : జంపుల అంజనేయులు మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలు, పుట్టిన రోజు వేడుకలు తదితర అన్ని రకాల శుభకార్యాలకు అనుకూలంగా విశాలమైన ప్రత్యేక గదులతో నిర్మించడం జరిగిందన్నారు. ఖానాపురం మండలంలోని ధర్మరావుపేటతో పాటు పలు గ్రామాలకు అందుబాటులో సువిశాల స్థలంలో నిర్మితమైన నూతన ఫంక్షన్ హాల్ ను సద్వినియోగించుకోవాలని పూర్తి వివరాలకు 94403 62981నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించగలరని తెలిపారు.

## దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో "సండేస్ ఆన్ సైకిల్" ను ప్రారంభించిన జీఎం అరుణ్ కుమార్ జైన్

సికింద్రాబాద్, సాక్ష్యం,జూన్ 8

దక్షిణ మధ్య రైల్వే ప్రధాన



నిర్వహణాధికారి అరుణ్ కుమార్ జైన్ ఆదివారం సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన "ఫిట్ ఇండియా సైక్లోథాన్" కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సైకిల్ యాత్రలో తానే స్వయంగా ఇతర రైల్వే అధికారులు, క్రీడాకారులతో కలిసి సైక్లింగ్‌లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎస్ .సి. ఆర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా స్కీమ్ %-% ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా నిర్వహించారు. యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వశాఖ పర్యవేక్షణలో, ఆరోగ్యాన్ని మన దైనందిన జీవితంలో భాగంగా మార్చే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టబడింది. రైల్వే ఉద్యోగులకు ఆరోగ్యపరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వేలో ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించే క్రమంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన రైల్వే క్రీడా సంఘాన్ని అభినందించారు. "ఆరోగ్యంగా ఉండటం ప్రస్తుత కాలంలో అత్యంత అవసరమన్నారు. ఫిట్ ఇండియా ఉద్యమం దేశవ్యాప్తంగా ఆరోగ్యంపై ప్రజల్లో చైతన్యం కలిగించిందనీ పేర్కొన్నారు .సైక్లింగ్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు .విదేశాల్లో ఇప్పుడు మళ్లీ చాలా మంది ఫిట్‌నెస్ కోసం సైక్లింగ్‌కు మళ్లుతున్నారనీ తెలిపారు .దీనివల్ల పర్యావరణ హితమైనదే కాకుండా శారీరక ఆరోగ్యానికి చాలా మంచిది," అని ఆయన పేర్కొన్నారు. ప్రతి రైల్వే ఉద్యోగి ఈ ఉద్యమంలో చురుకుగా



భాగస్వామి కావాలని జీఎం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు ప్రధాన నిర్వహణాధికారి నీరజ్ అగర్వాల్, డీఆర్ఎం భర్తేష్ కుమార్ జైన్ (సికింద్రాబాద్ డివిజన్), ఇతర సీనియర్ రైల్వే అధికారులు, దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, రైల్వే క్రీడాకారులు పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా ప్రజలందరినీ ఆరోగ్యవంతమైన జీవనశైలికి దారి తీసేలా ప్రధానమంత్రి విజన్ ఆధ్వర్యంలో రూపొందిన ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా "సండేస్ ఆన్ సైకిల్" అనే థీమాటిక్ క్యాంపెయిన్ ప్రారంభించబడింది. యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వశాఖతో పాటు కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలు చేస్తున్నారు. ప్రతి ఆదివారం జరిగే ఈ సైక్లింగ్ క్యాంపెయిన్‌తో ఫిట్‌నెస్ పై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని దక్షిణ మధ్య రైల్వే చేపట్టింది.


## నాణ్యమైన వైద్య సేవలకు నిలయాలు మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు

### ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి పేద ప్రజలకు వైద్య సేవలు విస్తృతపరచాలి

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 8 జూన్:

నాణ్యమైన వైద్య సేవలకు నిలయాలు మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు తార్కానాలుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.






ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో విస్తృతంగా పర్యటించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్లు, అధికారులతో కలియతిరిగి అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారానే సాధ్యపడుతుందని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది హాజరు పట్టికలు, మందుల నిల్వల రిజిస్టర్, ఓపి రిజిస్టర్ , సీజనల్ వ్యాధులపై రక్త నమూనాల సేకరణ సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్య సేవలపై ఆసుపత్రి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవసరమగు మందులు నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఐక్యంగా కలిసి నడిస్తేనే గుర్తింపు..

### బీసీ కులగణనతో ముదిరాజ్ లు రాజకీయంగా ఎదుగుదల

### నీలం మధు ముదిరాజ్

### రంగూడ లో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 8 జూన్:

ఐక్యమత్యంతో కలిసి ముందుకు నడిస్తేనే సమాజంలో గుర్తింపు గౌరవం దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్పూర్ లో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కులగణన తో మన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు రాజకీయంగా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులంతా రాజకీయంగా



బలపడాలని సూచించారు. ముదిరాజుల రాజకీయంగా ఎదిగేందుకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.రాజకీయంగా అన్ని వర్గాలు రాణించినప్పుడే సమాజ పురోగతి సాధ్యమవుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, చంద్రకళ గోపాల్, సాధువు మల్లేష్, నాయకులు తలారి రాములు, యాదగిరి, మన్నే రవీందర్,రత్నాల దశరథ్, జ్ఞానేశ్వర్, జిత్తయ్య,శ్రీశైలం, మల్లేష్, పాండు, శివ, కిషోర్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసిన కంటెస్టడ్ ఎమ్మెల్యే,మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్ కుమార్

సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 8: మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సికింద్రాబాద్ కంటెస్టడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్ కుమార్ పేర్కొన్నారు. లాలాపేట్ లోని మున్నూరు కాపు సంఘం లాలాపేట్ కార్యాలయంలో ఆదం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదం విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన




మాట్లాడతూ ఐక్య%శీ%గా ఉంటేనే అభివృద్ధి సంక్షేమం కొనసాగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని, బాల్యం నుంచే క్రమశిక్షణతో చదువుకొని సమాజానికి, తల్లితండ్రులకు, స్కూల్ కు పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆర్.వి. మహెందర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం మున్నూరు కావులు పనిచేస్తున్నారని చెప్పారు. మున్నూరు కాపులు తమ సభ్యత్వాన్ని పెంచుకొని సామాజిక సేవలో ముందుండాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని అన్ని రంగాల్లో రానించాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అనంతరం మున్నూరు కాపు సంఘం లాలాపేట్ అధ్యక్షులు చిలుక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మీసాల శ్రీనివాస్, కోషాధికారి కొండమడుగు నాగరాజు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా లాలాపేట్ మున్నూరు కావు సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సంఘం అద్వర్యంలో ఆదం విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిలుకూరి వెంకట్ రావు, చింతల క్రిష్ణస్వామి, సేవెల్లి వెంకటేష్, గర్వమోహన్, మాడ ప్రమోద్, కార్యదర్శులు చెలిమెల రాజు, పోట్ల చెరువు ముత్యాలు, పార్వతి పరమేష్, సప్పిడి వెంకటేష్, అరుల లక్ష్మీనారాయణ, న్యాయ సలహాదారులు వంగ వెంకట్ రాజు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు మీసాల ప్రకాష్ రావు, చిలుక సంతోష్ కుమార్, తోట కార్తిక్ చక్రవర్తి, మీసాల శ్రీనివాస్, గుండం చంద్ర కుమార్, ఎం. సంతోష్, వంగాల సురేష్, ముత్యాల రాజ్ కుమార్, పార్వతి రాము, లక్కాకుల రమేష్, కాక సంతోష్ పాటు పలువురు పాల్గొన్నారు.

## జవహర్ లాల్ బాలకేంద్రం ఏర్పాటుకు కృషి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు

కోదాడ జూన్ 8 (సాక్ష్యం):

కోదాడలో జవహర్ లాల్ బాలకేంద్రం ఏర్పాటుకు మంత్రి ఉత్తమ్,






ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో రిషి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 45 రోజులపాటు నిర్వహించిన సమ్మర్ డాన్స్ కోచింగ్ లో శిక్షణ పొందిన 30 మంది విద్యార్థులకు డాన్స్ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావు తో కలిసి ప్రశంశ పత్రాలు అందజేశారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, రిషి డాన్స్ అకాడమీ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావు, లేడీ డాన్స్ కోచర్ లు ప్రవళిక, వర్షిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపును ప్రారంభించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ సర్కిల్ జూన్ 8 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వెంకటాపురం కొత్త బస్తి లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ తమిళ సంఘం ఆధ్వర్యంలో లైఫ్ లైన్, తులసి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిని కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో విశాల్, రాకేష్, అరవింద్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

### గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి

## మెరిట్ సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత




**మల్కాజిగిరి జూన్ 8 (సాక్ష్యం న్యూస్)** పదో తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మల్లికార్జున నగర్ లో గల గంగపుత్ర భవన్ లో మల్కాజ్గిరి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్ పాల్గొని, గంగపుత్ర సంఘం ప్రతినిధులతో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు బాలయ్య ప్రధాన కార్యదర్శి ఆదిశంకర్, ట్రెజరర్ ఎల్లయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరు అనిల్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా గెలుపొంది అనతికాలంలోనే డిప్యూటీ స్పీకర్ కిరీటం

### - మండల కేంద్రంలో అభిమానుల సంబురాలు



**సాక్ష్యం న్యూస్ జూన్ 08 దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మండలపార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమములో డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రాంచంద్రు నాయక్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బైక్ లపై ర్యాలీ నిర్వహించి బాణాసంచ పేల్చి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. అనంతరం బట్టు నాయక్ మాట్లాడుతూ.. డా,రామచంద్రు నాయక్ పెద్దవంగర మండలంలో జన్మించిన ఆయన 2006 లో రాజకీయ రంగప్రవేశం చేసి టిడిపి అనుబంధ వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా 2006లో పనిచేసి ఆ తర్వాత 2014 శాసనసభ ఎన్నికల్లో డోర్నకల్ టిడిపి అభ్యర్థిగా, 2018లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడి మళ్లీ కాంగ్రెస్ పార్టీ నుంచి 2023లో భారీమేజారిటితో డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన అనతి కాలంలోనే ఆయన నేడు ప్రకటించిన మంత్రి వర్గ విస్తరణలో డిప్యూటీ స్పీకర్ పదవి చేపట్టినారని అన్నారు. అలాగే వారిని స్పూర్తిగా తీసుకుని ప్రతి ఒక్క కార్యకర్త ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# లండన్ కిడ్స్ స్కూల్ ప్రారంభం

**కోదాడ జూన్ 8 (సాక్ష్యం)** కోదాడ పట్టణం లో 18 వార్డ్ లో లండన్ కిడ్స్ స్కూల్ ను ఆ వార్డ్ మాజీ కౌన్సిలర్ కర్రి శివసుబ్బారావు ప్రారంభించారు.. వారు మాట్లాడుతూ 18 వార్డులో ప్రారంభించటం అభినందనీయం అని, పిల్లలకి అందుబాటులో,అన్ని సౌకర్యాలు యజమాన్యం కల్పించిందని, అభివృద్ధి పథంలో ఈ స్కూల్ ఉండాలని అన్నారు. ఈ స్కూల్ కరెస్పాండెంట్ మరియూ ప్రిన్సుల్ జూడి మధు సుధన్ రావు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండేవిధంగా తమ స్కూల్ ఉంటుందని అన్నారు. కంబాల రంగా, అమరాగాని నాగేశ్వరావు, కంబాల ప్రసాద్, అక్కుల ఇంద్రాసెనా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మల్లు జగన్నాథ రెడ్డి, నాగార్జున రెడ్డి, పాల్గొన్నారు



## పుణ్యక్షేత్రాలకు, విహార యాత్రలకు ప్రత్యేక బస్సులు

- ఆర్టిసి టూర్ ప్యాకేజీలను వినియోగించుకోవాలి
- నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి



**నర్సంపేట జూన్ 8( సాక్ష్యం న్యూస్ ) :** పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఆర్టీసీ టూర్ ప్యాకేజీలను ప్రజలు వినియోగించుకోవాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు. నర్సంపేట నుండి 1 .భద్రాచలం-పర్ణశాల-కిన్నెరసాని-మల్లూరు-బొగత జలపాతం. 2 .కొమురవెల్లి-వేములవాడ-కొండగట్టు-ధర్మపురి-గూడెంగుట్ట. 3.నాగార్జునసాగర్-స్వర్ణగిరి-యాదగిరిగుట్ట. 4.పంచారామాలు:అమరావతి, ద్రాక్షారామం, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, మరియు విజయవాడ. 5.విజయవాడ, ద్వారాకాతిరుమల, భద్రాచలం. కి మరియు 40మంది ప్రయాణకులు ఉంటే మీరు కోరుకున్న ప్రదేశాలకు బస్సులను నడుపబడును అని తెలియజేసారు. వివరాలకు 9959226052,9866373825, 9989038476 నెంబర్లను సంప్రదించగలరని కోరారు.

### రామాయణపేట మండలం అక్కన్నపేట చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక పరిశీలన





**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 8 జూన్** ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అక్కన్నపేట చౌక ధరల రైస్ దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. బియ్యం నాణ్యతను ఈపాస్ డివైస్ లో కొత్తగా వచ్చిన సాఫ్ట్వేర్ పని విధానాన్ని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజాపంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల తదితరులు పాల్గొన్నారు

## ఉక్కు పరిశ్రమల ఏర్పాటుతోనే భవిష్యత్

ఉద్యోగ,ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి

**కడప, జూన్8 సాక్ష్యం న్యూస్ :** దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి క్పంచడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగా. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని పక్కన పెట్టరాదు. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ గతంలో నివేదిక ఇచ్చినా..దేశం కోసం వీటిని నిర్మించాల్సిందే. కేంద్రప్రభుత్వ దగా స్పష్టమవుతోం. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్ఐఎన్ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్ఫోర్స్ను 2016 అక్టోబర్లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించిం. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపిం. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేకలో పేర్కొం. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాక మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించాలి. మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేకను గురించి ప్రస్తావించలేదంటేనే కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోం.. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్డిఎ ప్రభుత్వం దోబూచులాడిం. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనలో కాలయాపన చేసిం. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోం. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిపివేసిం. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చిం. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగా. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు.

### పుట్టినరోజు సందర్భంగా

## పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ




**కోదాడ జూన్ 8 (సాక్ష్యం)** వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో,ఈ రోజు డిస్టిక్ట్ 104ఏ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా:జగిని ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారం తో కోదాడ లోని కుక్కడపు అజయ్ కుమార్ వీధి లో ఉన్న ఓరుగంటి పాండు మసాజ్ చైర్ సెంటర్ నందు ఫ్రూట్ కటింగ్ చేయించి, శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది .ఒక నిరుపేద కుటుంబానికి బియ్యం నిత్యావసరాలు పంపిణీ చేశారు. అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు,సెక్రటరీ పత్తి నరేందర్,కోశాధికారి వెంపటి ప్రసాద్,ఐపీసీలు చల్లా విజయ శేఖర్, వంగవీటి లోకేష్, డి ఐ చల్లా లక్ష్మి నరసయ్య, డీపీసీ ఇమ్మడి సతీష్ బాబు, డి పి వో బండారు శ్రీనివాసరావు, జడ్ సి వంగవీటి నాగరాజు, గౌరవ సలహాదారులు దేవరశెట్టి శంకర్,వైస్ ప్రెసిడెంట్ చుండూరు నాగమల్లేశ్వరరావు,వాసవి క్లబ్ సీనియర్ సిటిజెన్ ప్రెసిడెంట్ స్వామి పుల్లయ్య, సెక్రటరీ తోట రమేష్, వాసవి క్లబ్ కొమరబండ ప్రెసిడెంట్ ఓరుగంటి శ్రీనివాసరావు,మరియు వాసవియన్స్ ఓరుగంటి పాండు, సంకా సాయి మహేంద్రా లు పాల్గొన్నారు.

## కల్పిత శ్లోకాల గుట్టు విప్పిన త్రైత సిద్ధాంత భగవద్గీత

### - కూచిపూడి గ్రామంలో ధర్మ ప్రచారం



**కోదాడ జూన్ 8 (సాక్ష్యం)** కొంత మంది తమ స్వలాభం కోసం భగవద్గీతలో చేర్చిన కల్పిత శ్లోకాల రహస్యాన్ని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత బహిర్గతం చేసిందని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో ధర్మ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడు చెప్పిన గీతా జ్ఞానానికి విరుద్ధమైన శ్లోకాలను వ్యాసుడి తదనంతరం కొంత మంది పండితులు విరుద్ధమైన కల్పిత శ్లోకాలను చేర్చారని, త్రైత సిద్ధాంత భగవద్గీతలో ఆ కల్పిత శ్లోకాలను తొలగించడం జరిగిందన్నారు. చాతుర్వర్ణం అనే శ్లోకానికి 330 మందికి పైగా స్వామీజీలు చూచివ్రాత మాదిరిగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అని కులాల పేర్లతో వివరణ వ్రాశారని, ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరణ వ్రాసిన త్రైత సిద్ధాంత భగవద్గీతలో చాతుర్వర్ణం అంటే మనిషి తలలో ఉన్న తామసులు, రాజసులు, సాత్వికులు, యోగులు అనే నాలుగు వర్ణాల గురించి వ్రాసి శ్రీకృష్ణుడి నిజ భావాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. బ్రహ్మ తల నుంచి బ్రాహ్మణ కులస్తులు, చాతీ నుంచి క్షత్రియ కులస్తులు, తొడల నుంచి వైశ్యులు, కాళ్ళ నుంచి శూద్రులు వచ్చారని పురాణాల కల్పిత కథలను త్రైత సిద్ధాంత భగవద్గీత ఖండిస్తుందన్నారు. దేవుడికి కుల, మతాలు లేవన్నారు. దేవుడి దృష్టిలో సర్వజీవరాశులు సమానమే అన్నారు. ఇంటింటి ప్రచారంలో ముత్తవరపు శైలజ, జాస్తి శివరామకృష్ణ, నర్సింహారావు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక




**కోదాడ జూన్ 8 (సాక్ష్యం)** కోదాడ ఈఆర్ఎస్ ఇండోర్ స్టేడియంలో ఆది వారం రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు సూర్యాపేట జిల్లా సీనియర్ మహిళల ,పురుషుల జట్లను ఎంపిక చేసినట్లు బాల్ బ్యాడ్మింటన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి తోట రంగారావు ఆదివారం ఇఆర్ఎస్ ఇండోర్ స్టేడియంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. మొత్తం 25 మంది క్రీడాకారులు రాష్ట్ర పోటీలకు వివిధ విభాగాల నుండి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచింగ్ లు ఖాజా, పజిల్ నిసార్ ఖాజజలీల్, క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోకల దేవదాస్ పుట్టిన రోజు వేడుకలు



**చిట్యాల జూన్ 08(సాక్ష్యం)** జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ పుట్టిన రోజు సందర్భంగా శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి చైర్మన్ కాటం వెంకన్న, నాయకులు జడల చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, బొబ్బలి రాంరెడ్డి, దేశపాక రాజేష్, ఫరీద్, కొల్లోజు వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, చోళ్ళేటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్తని పక్కాగా తుడిచేద్దాం




ఒకేసారి పెద్ద సంఖ్యలో ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు షేర్ చేస్తుంటాం. దీంతో వాట్సాప్ వినియోగదారులకు స్టోరేజ్ సమస్యలు రావడం చాలా సహజం. ముఖ్యంగా గ్రూప్ చాట్‌లు, అనవసరమైన ఫార్వర్డ్ మెసేజ్‌లు స్టోరేజ్ ఫుల్ అయ్యేలా చేస్తాయి. ఫలితంగా ఫోన్ పనితీరు మందగిస్తుంది. కొత్త ఫైల్స్ స్టోర్ చేయడానికి స్థలం ఉండదు.వాట్సాప్ స్టోరేజ్‌ను సమర్థంగా నిర్వహిస్తే.. సగం సమస్య పరిష్కారం అయినట్టే. ఇందుకోసం మొదట మీ మొబైల్లో వాట్సాప్ ఓపెన్ చేసి, సెట్టింగ్స్‌కు వెళ్లండి. అక్కడ స్టోరేజ్ అండ్ డేటాను ఎంచుకోవాలి. అందులో మేనేజ్ స్టోరేజ్ ఆప్షన్‌ను ట్యాప్ చేయాలి. అప్పుడు 'లార్జ్ ఫైల్స్', 'ఫార్వర్డ్ మెనీ టైమ్స్' కేటగిరీలు చూడొచ్చు. ఫైల్స్‌ను త్వరగా గుర్తించడానికి లార్జెస్ట్ ద్వారా సార్టింగ్ చేయండి.ఎక్కువ స్థలం ఆక్రమిస్తున్న ఫైళ్లను సులభంగా గుర్తించవచ్చు. మీరు తొలగించదలచిన ఫైల్‌ను ఎంచుకుని, డిలిట్ చేసేయొచ్చు. అలాగే, గ్రూప్‌లోని మెసేజ్‌లన్నీ ఒకేసారి క్లియర్ చేయడానికి, ప్రత్యేక చాట్ క్లీనప్ ఆప్షన్‌ను కూడా వినియోగించుకోవచ్చు.

## తర్వాత చూద్దాంలే అనుకుంటే..




టైమ్‌పాస్‌కి మాత్రమే కాకుండా అన్ని అవసరాలకు తగిన కంటెంట్‌ని యూట్యూబ్‌లో నిత్యం చూస్తుంటాం. కానీ, కొన్నిసార్లు చూడటానికి టైమ్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేస్తారు? ఆయా వీడియోలను లింక్‌లను కాపీ చేసి విండోస్ ఉన్న స్టిక్కీ నోట్స్‌లోనో.. మరెక్కడైనా సేవ్ చేసి పెట్టుకుంటున్నారా? అంత కష్టపడక్కర్లేదు. యూట్యూబ్ ప్రత్యేకంగా 'వాచ్ లేటర్' అనే ఫీచర్‌ను అందిస్తున్నది. చాలామంది పెద్దగా గమనించరు. దీంతో చాలా సులభంగా వీడియోలను బుక్ మార్క్ చేసి పెట్టుకోవచ్చు. డెస్క్‌టాప్ లేదా మొబైల్ యాప్‌లో ఈ ఫీచర్‌ను సులభంగా ఉపయోగించవచ్చు. సేవ్ చేయాలనుకున్న వీడియోను ఓపెన్ చేసిన తర్వాత కనిపించే మూడు చుక్కల ఐకాన్ (మెనూ)పై క్లిక్ చేసి 'సేవ్ టు ప్లేలిస్ట్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అక్కడ 'వాచ్ లేటర్ చెక్ బాక్స్‌ను ట్యాప్ చేయడం ద్వారా ఆ వీడియోను సేవ్ చేసుకోవచ్చు.ఇలాగే, మొబైల్ యాప్‌లో కూడా 'సేవ్' బటన్ ట్యాప్ చేసి 'వాచ్ లేటర్' ఎంపిక చేయడం ద్వారా వీడియోలు జాబితాలో చేరతాయి. ఇలా సేవ్ చేసిన వీడియోలను 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌లో చూసేందుకు డెస్క్‌టాప్‌లో ఎడమవైపు ఉన్న హాంబర్గర్ మెనూలో 'వాచ్ లేటర్' ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. మొబైల్ యాప్‌లో, హోంపేజీలో కింద ఉన్న లైబ్రరీ ట్యాబ్ ద్వారా 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌కు చేరుకోవచ్చు. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులకు వీడియోల లింక్‌ను కాపీ చేసి భద్రపర్చుకోవాల్సిన అవసరం ఉండదు.

# 75 చాలెంజ్!

**ఇప్పుడంతా.. '75 హార్డ్ చాలెంజ్' ట్రెండ్ కొనసాగుతున్నది. 2025 నూతన సంవత్సర తీర్మానాల్లో.. ఇప్పుడిదే వైరల్‌గా మారింది. దీని గురించి కొత్తగా వింటున్నవారు మాత్రం.. '75 హార్డ్ చాలెంజ్' అంటే ఏమిటి? దీని నియమాలేంటి? దీన్ని కొనసాగించడం వల్ల కలిగే లాభాలేంటి? నష్టాలేంటి? అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఈక్రమంలో '75 హార్డ్ చాలెంజ్' గురించి వ్యాయామ నిపుణులు ఇలా వివరిస్తున్నారు.'75 హార్డ్ చాలెంజ్'లో కఠిన నియమాలను పాటించాల్సి ఉంటుంది. అందులో ప్రధానమైనది.. 75 రోజులపాటు ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌కు, మద్యానికి దూరం పాటించాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు చొప్పున 45 నిమిషాలపాటు వ్యాయామం చేయాలి.**



ఈ రెండు వ్యాయామాల్లో ఒకటి కచ్చితంగా ఇంటి బయటే చేయాల్సి ఉంటుంది. పార్క్, జిమ్, ఆరుబయట ప్రదేశాలను ఎంచుకోవచ్చు. రోజూ మూడు లీటర్ల మంచినీళ్లు తాగాలి. ప్రతిరోజూ కనీసం 10 నిమిషాలపాటు ఒక నాన్ ఫిక్షన్ పుస్తకం చదవాలి. కొంచెం కష్టమైనా.. ఇష్టంగా ఫాలో అయిపోతే మానసికంగా, శారీరకంగా ఎంతో మార్పు కనిపిస్తుందని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు.అంతేకాదు.. ఈ చాలెంజ్‌లోకి దిగినవారిలో చాలామంది.. 75 రోజులు పూర్తయినా ఈ నియమాలను కొనసాగిస్తూనే ఉన్నారట. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ఆహార అలవాట్లు మెరుగుపడటం, పుస్తకాలు చదివే పద్ధతిలోనూ వారు చాలా మార్పులు గమనిస్తున్నారట. 75 రోజులపాటు ఫాలో కావడం వల్ల.. ఈ చాలెంజ్ ప్రభావాలు త్వరగా వదిలిపోవని నిపుణులు చెబుతున్నారు. బయటి ఆహారాన్ని మానేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు డబ్బుకూడా ఆదా అవుతుందని అంటున్నారు. ఇక పుస్తకాలు చదవడం.. ఆలోచనా విధానంలో మార్పులు తీసుకొస్తుంది. ఇలా.. ఇష్టపడి చేస్తే చాలెంజ్‌ను పూర్తి చేయడంతోపాటు దీర్ఘకాలంపాటు కొనసాగించవచ్చని సలహా ఇస్తున్నారు.



# పోయాం మోసం.. అనొద్దంటే..

జేబులో పర్సులు ఉండటం లేదు.. నోట్లు పెట్టుకోవడం ఎప్పుడో మానేశాం. అంతా ఫోన్‌తోనే.. డిజిటల్ వాలెట్‌లు దున్నేస్తున్నాయ్. యూపీఐ చెల్లింపులు పరిపాటిగా మారిపోయాయ్. స్కాన్ చేయడం.. ఖుషీగా సాగిపోవడం!! అంతా బాగానే ఉందిగానీ.. ఈ స్మార్ట్ పేమెంట్ల వెనుక జరుగుతున్న మోసాల సంగతేంటి?

మహేశ్‌ది వరంగల్. తను చేసిన హస్తకళాకృతులను ఆన్‌లైన్ ద్వారా అమ్ముతుంటాడు. ఓ వ్యక్తి పెద్ద ఆర్డర్ ఇస్తూ, UPI స్క్రీన్‌షాట్లు పంపాడు. కోరిన వస్తువులు డెలివరీ చేశాడు మహేశ్. ఆ తర్వాత ఆర్డర్ ఇచ్చిన వ్యక్తి చేసిన చెల్లింపులు నకిలీవని తెలిసింది. అప్పటికే, రమేశ్ లక్ష రూపాయల నష్టం చవిచూశాడు. చెప్పూ వెళ్తే ఇలా చోటు చేసుకుంటున్న నకిలీ పేమెంట్లనే 'జంప్ పేమెంట్ స్కామ్' అంటున్నారు. ఇప్పుడిదో ట్రెండింగ్ మోసం. డిజిటల్ చెల్లింపులు ఇబ్బడిముబ్బడిగా పెరగడమే దీనికి ప్రధాన కారణం.

### ఉన్నదీ హాంఫట్!

ఇలాంటి స్కామ్‌లు తెలివిగా సాగుతున్నాయి. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. మోసానికి గురవ్వడం ఖాయం. స్కామర్లు తాము పెద్ద కస్టమర్లుగా పరిచయం చేసుకుంటారు. భారీ ఆర్డర్ ఇస్తారు. పేమెంట్ చేశామని నకిలీ స్క్రీన్‌షాట్లు, రసీదులు పంపుతారు. 'పొరపాటున ఎక్కువ డబ్బు పంపించాం, దయచేసి ఆ డబ్బు వెనక్కి పంపండి' అని మర్యాదగా అడుగుతారు. బాధితులు వారి మాటలు నమ్మి డబ్బు వెనక్కి పంపేస్తారు. వాళ్లు పంపామని చెప్పిన డబ్బు కేవలం స్క్రీన్‌షాట్‌పైనే ఉంటుంది కానీ, ఆ మొత్తం మీ ఖాతాలో జమ కాదు. ఈ విషయం తెలియక వాళ్లు ఎక్కువగా పంపామని చెప్పిన మొత్తం తిరిగి చెల్లించేసి చేతులు కాల్చుకుంటాం అన్నమాట. అకౌంట్ వెరిఫై చేస్తే వాళ్ల తాలూకు ఎలాంటి లావాదేవీలూ కనిపించవు. ఎలాంటి రుజువులూ ఉండవు. మీరు పోగొట్టుకున్న డబ్బు వివరాలు మాత్రమే కనిపిస్తాయి. అప్పుడుగానీ మీరు మోసపోయారని అర్థం కాదు.

### అవగాహన అవసరం

ఈ జంప్ డిపాజిట్ మోసాలను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం. అందుకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకోవాలి. ఫోన్‌కి వచ్చే మెసేజ్‌లు.. వాట్సాప్‌కి వచ్చే స్క్రీన్‌షాట్‌లను నిజం అని నమ్మొద్దు. వాటిని ఎవరైనా పంపేందుకు ఆస్కారం ఉంటుంది అనే లాజిక్‌ని డెవలప్ చేసుకోవాలి. అప్పుడు ఎవరైనా స్క్రీన్‌షాట్, మెసేజ్ పంపి మీకు డబ్బులు వచ్చేశాయని చెబితే నమ్మరు. మీ ఖాతాలో నిజంగా డబ్బు క్రెడిట్ అయిందో, లేదో బ్యాంకు స్టేట్‌మెంట్ ద్వారా చెక్ చేసుకోవాలి. మీకు వచ్చిన మెసేజ్ బ్యాంకు అధికారిక సందేశమో కాదో చూసుకోవాలి. అప్పుడే.. ఇలాంటి జంప్ స్కామర్ల బారినపడకుండా ఉండగలం.

### రక్షణ ఎలా?

**వాస్తవాలు ధ్రువీకరించాలి:** స్క్రీన్‌షాట్లు లేదా మెసేజ్‌లపై నమ్మకం పెట్టుకోవద్దు. బ్యాంకు యాప్‌లో గానీ, వెబ్‌సైట్‌లో గానీ.. మీ ఖాతా చూశాకే ఆ పేమెంట్‌ను నమ్మండి. స్క్రీన్‌షాట్లు, మెసేజ్‌లు జనరేట్ చేయడం ఈ డిజిటల్ జమానాలో తేలిక అని గ్రహించాలి. అంతేకాదు, బ్యాంకు అఫీషియల్ ట్రాన్‌సాక్షన్ స్క్రీన్‌షాట్ తీయడం సాధ్యం కాదనే విషయాన్ని గుర్తెరగాలి.పదేపదే అడిగారా..: స్కామర్లు సాధారణంగా ఎక్కువగా ఒత్తిడి చేస్తారు. 'త్వరగా డబ్బు పంపించాలి' అని అడుగుతుంటారు. ఇలా పదేపదే కాల్స్ చేస్తున్నారంటే.. కచ్చితంగా వాళ్లు స్కామర్లే అని గుర్తించాలి.

**తస్మాత్ జాగ్రత్త:** మీరేదైనా వ్యాపారం చేస్తున్నట్టయితే.. చెక్కులు గానీ, పెద్దమొత్తంలో లావాదేవీ గానీ బ్యాంకు నుంచి క్లియరెన్స్ వచ్చే వరకు వేచి ఉండటం చాలా అవసరం. బ్యాంకు అప్లికేషన్ల ద్వారా అధికారిక నోటిఫికేషన్లను మాత్రమే నిజం అని నమ్మండి. గిఫ్ట్‌కార్డులు లేదా ఇతర అనుమానాస్పద పద్ధతుల ద్వారా డబ్బు తిరిగి పంపాలని అడిగితే, జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే.. డబ్బు పోగొట్టుకున్న బాధితులు ఆయా ప్లాట్‌ఫామ్‌లలో పంపినవాటిని ఆధారాలుగా చూపలేరు.

### సమస్యను ఎవరికి రిపోర్ట్ చేయాలి?

అవగాహన లేక మోసపోయాం అని చింతిస్తూ కూర్చోవద్దు. ఆర్థిక నష్టం జరిగిన వెంటనే బ్యాంకుకు సమాచారం ఇవ్వండి. ఒకవేళ మీరు అఫీషియల్‌గానే బ్యాంకుల నుంచి డబ్బు పంపి ఉంటే స్టేట్‌మెంట్స్‌ని రుజువులా చూపొచ్చు. అలా కాకుండా మీరేదైనా గిఫ్ట్‌కార్డుల్ని పంపితే.. వాటికి బ్యాంకులు బాధ్యత వహించవు. తర్వాత సైబర్ క్రైమ్ సెల్‌లో ఫిర్యాదు చేయడం అవసరం. అందుకు https://www.cybercrime.gov.in సైట్‌ని చూడండి. టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయొచ్చు. UPI పేమెంట్ సమస్యల కోసం NPCI పోర్టల్ ద్వారా కూడా కంప్లయింట్ చేయొచ్చు. అయితే మీరు ఎలాంటి ఫిర్యాదు చేయడానికైనా రుజువులు అవసరం. అందుకే.. మీరే చేసిన చెల్లింపులకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు, ఇతర మెసేజ్‌లను భద్రపరుచుకోండి.

### ఇతర యూపీఐ కస్టమర్ కేర్ నెంబర్లు..

**భీమ్ యూపీఐ కస్టమర్ కేర్ నెంబర్: 1800-120-1740, మెయిల్ ఐడీ:** bhim@npci.org.in

**గూగుల్ పే కస్టమర్ కేర్ నెంబర్: 1800-419-0157, మెయిల్ ఐడీ:** support-in@google.com

**ఫోన్ పే కస్టమర్ కేర్ నెంబర్: 080-68727374 / 022-68727374, మెయిల్ ఐడీ:** support@phonepe.com

**పేటీఎం కస్టమర్ కేర్ నెంబర్: 0120-4456-456, మెయిల్ ఐడీ:** care@paytm.com

**అమెజాన్ పే కస్టమర్ కేర్: 1800-419-7355, మెయిల్ ఐడీ:** cs-reply@amazon.in

## స్మార్ట్‌ఫోన్ మెయింటేన్ చేస్తే చాలదు..

# స్మార్ట్‌గా ఆలోచించాలి..

**ట్రూకాలర్ లాంటి యాప్స్‌తో అలెర్ట్‌గా ఉన్నా.. అన్‌నోన్ నంబర్లు ఎత్తొద్దని వ్రతం పూనినా.. తెలియని ఫోన్ నంబర్లను బ్లాక్ చేస్తున్నా.. 'కాల్'నాగులకు కళ్లెం పడటం లేదు. ఎంత అవాయిడ్ చేసినా కొత్త నంబర్ల నుంచి కాల్స్ పరంపర కొనసాగుతూనే ఉంటున్నది. పొరపాటున ఎత్తామా.. పోలీసులమనీ, బ్యాంకు అధికారులమనీ నమ్మబలికి కాటు వేస్తున్నారు. టెలికామ్ సంస్థ ప్రతినిధులమని చెప్పి సిమ్‌కార్డు రద్దు చేస్తున్నామనీ మోసానికి తెగబడుతున్నారు. చాలావరకు ఇలాంటి కాల్స్ ఎక్కువగా విదేశాల నుంచే వస్తుంటాయి. వారి మాటలను నమ్మిన వాళ్లను నట్టేట ముంచడమే ఫేక్‌కాలర్స్ లక్ష్యం. వినియోగదారులను ఒత్తిడిలోకి నెట్టి.. వ్యక్తిగత వివరాలను సేకరించి, ఆర్థిక మోసాలకు పాల్పడటం వారికి వైకుంఠపాళి ఆడినంత ఈజీ! ఈ ఉచ్చులో పడకుండా ఉండాలంటే ఇలా చేయండి..**

స్మార్ట్‌ఫోన్
మెయింటేన్ చేస్తే చాలదు.. స్మార్ట్‌గా ఆలోచించాలి కూడా! మనం తెలియని వ్యక్తికి ఫోన్ చేసి ఎప్పుడైనా మీ ఖాతా వివరాలు చెప్పమని అడుగుతామా! అడగం కదా!! కానీ, మనకు ఎవరైనా ఫోన్ చేసి అవే వివరాలు అడిగితే సందేహించకపోతే తప్పు మీదే అవుతుంది కదా!! అంతెందుకు ఏదైనా నేరం జరిగితే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాకే యాక్షన్‌లోకి దిగుతారు. అంతేకానీ, ఫోన్ చేసి 'మీ పేరు మీద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నామనీ, క్రైమ్ చేశారనీ' చెప్పరు. అలా ఎవరైనా బెదిరిస్తే.. అది ముమ్మాటికీ ఫేక్ కాల్ అని నిర్ధారణకు రావాలి. వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేయాలి. అక్కడితో ఆగిపోకుండా.. పోలీసులకు సమాచారం అందించాలి.

### ఎలా జాగ్రత్తపడాలి?

గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది అనుకుందాం! ఆ ఫోన్ చేసింది ఫేక్‌రాయుడు అయితే.. ఆ వ్యక్తి మాటల్లో అర్జెంట్.. క్రిటికల్ అనే పదాలు ఎక్కువగా వినిపిస్తాయి. మిమ్మల్ని ఒత్తిడికి గురి చేసి.. మీరు వాళ్ల ట్రాప్‌లో పడ్డారని అనిపించగానే డబ్బులు డిమాండ్ చేయడం మొదలుపెడతారు. మీరు మళ్లీ ఆలోచనలో పడుతున్నారన్న అనుమానం రాగానే హద్దు మీరి మాట్లాడుతుంటారు. బెదిరింపులకు పాల్పడతారు. ఇవన్నీ గమనించి వాళ్లు నకిలీ అని అంచనాకు రావొచ్చు. వీరిని జాగ్రత్తగా డీల్ చేయాలి. వ్యక్తిగత వివరాలను అడిగితే స్పందించొద్దు. ఓటీపీ అడిగితే చెప్పొద్దు. ఆధార్ వివరాలు అస్సలు ఇవ్వొద్దు. ఈ విషయాలు మీరు పాటించడం మాత్రమే కాదు.. మీ ఇంట్లో ఫోన్ వాడుతున్న పెద్దలకూ చెప్పండి. ఈ రకమైన మోసాల పట్ల అవగాహన కల్పించండి. ఈ తరహా కాల్స్ నంబర్లను ట్రాకింగ్ యాప్‌లతో బ్లాక్ చేయండి. అవసరమైతే 1930కి ఫిర్యాదు చేయండి. సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయండి.

వీటి సాయం తీసుకోండి

నకిలీ ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ప్రత్యేకమైన వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. సైబర్ నిపుణుల సిఫారసుల ప్రకారం ఈ వేదికలు ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

సంచార్ సాథి (DOT): https://sancharsaathi.gov.in/sfc/
నకిలీ ఫోన్ నంబర్లు, సందేశాలు, ఇతర టెలికాం మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది.

సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ (MHA): https://cybercrime.gov.in/
ఏవైనా ఫోన్ నెంబర్లు, ఈమెయిల్స్ ఫేక్ అనిపిస్తే.. ఆ మోసాలపై ఫిర్యాదు చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్ సాయపడుతుంది.

స్పామ్ కాల్స్ నివారణ (TRAI): https://trai.gov.in/
వ్యాపార సంబంధిత అనవసర కాల్స్, సందేశాల్ని నివారించేందుకు ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చు.

రిపోర్ట్ ఇంటర్నేషనల్ ఫేక్ కాల్స్ (RICWIN):
https://sancharsaathi.gov.in/InternationalCall/
భారత నంబర్‌తో వస్తున్న అంతర్జాతీయ ఫేక్‌కాల్స్ గురించి సమాచారాన్ని అందించవచ్చు.

సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహన కోసం.. రిపోర్ట్ చేసేందుకు https://www.endnowfoundation.org/how-to-report-on-social-media/ సైట్‌ని చూడొచ్చు.

నకిలీ కాల్స్ గుర్తించడం ఎలా?

ఎన్నడూ చూడని నంబర్ అనిపిస్తే అనుమానించాలి. ఫోన్ నంబర్‌లో 10 అంకెలు లేకపోయినా, నంబర్‌కు ముందు +91 కనిపించకపోయినా.. అది ఫేక్ కాల్ అయి ఉండొచ్చు.

మాటల్లో మిమ్మల్ని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటే.. వాళ్లు సైబర్ మోసగాళ్లని అనుమానించండి. 'బ్యాంకు అకౌంట్ బ్లాక్ చేస్తామనీ, అరెస్ట్ వారెంట్ ఇష్యూ చేస్తామనీ' అన్నారంటే ఫేక్‌గాళ్లని డిసైడ్ అవ్వండి.

ట్రాప్‌లో మిమ్మల్ని ఇరికించామని ఓ అంచనాకు వచ్చాక.. తక్షణమే డబ్బులు పంపాలని డిమాండ్ చేస్తారు. లింకులు పంపడం లేదా ఆన్‌లైన్ పేమెంట్స్ కోసం ఒత్తిడి చేస్తారు. అప్పుడైనా అలెర్ట్ కావాల్సిందే!

స్పష్టత లేని సమాచారంతో మీ ముందుకు వస్తారు. వాళ్లు మాట్లాడే భాషకూ, చెప్పిన ప్రొఫెషన్‌కూ పొంతన ఉండదు. కొన్నిసార్లు వాళ్ల మాటల్లో తప్పులు దొర్లుతాయి. అలాంటప్పుడైనా ఆ కాల్ చేసింది మోసగాడు (ఫ్రాడ్‌స్టర్) అని అప్రమత్తం కావాలి.





## అరుదైన రికార్డ్‌కు చేరువలో జో రూట్

ఇంగ్లాండ్ టెస్ట్ క్రికెట్ దిగ్గజం, జో రూట్, అంతర్జాతీయ క్రికెట్‌లో మరో అద్భుతమైన మైలురాయిని చేరుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. భారత్‌పై టెస్ట్ క్రికెట్‌లో 3000 పరుగులు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా రూట్ చరిత్ర సృష్టించనున్నాడు. ప్రస్తుతం రూట్ భారత్‌పై 30 టెస్ట్ మ్యాచ్‌లలో 58.08 సగటుతో 2846 పరుగులు సాధించాడు. ఇందులో 10 సెంచరీలు కూడా ఉన్నాయి. ఈ అద్భుతమైన రికార్డును సాధించడానికి అతనికి కేవలం 154 పరుగులు మాత్రమే అవసరం. జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో గొప్ప రికార్డును కలిగి ఉన్నాడు. జో రూట్ ఇంగ్లాండ్ తరపున 153 టెస్ట్ మ్యాచ్‌ల్లో 50.8 సగటుతో 13006 పరుగులు చేశాడు. జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో 36 సెంచరీలు, 65 హాఫ్ సెంచరీలు చేశాడు.జో రూట్ తన టెస్ట్ కెరీర్ మొత్తంలో భారత్‌పై అసాధారణమైన ప్రదర్శన కనబరిచాడు. భారత బౌలర్లకు ఒక పెద్ద సవాలుగా నిలిచాడు. స్పిన్, పేస్ రెండింటినీ సమర్థవంతంగా ఎదుర్కొంటూ, భారత పిచ్‌లలో కూడా నిలకడగా పరుగులు సాధించగలిగాడు. అతని బ్యాటింగ్‌లో ఉన్న పద్ధతి, స్వీప్ షాట్లపై పట్టు, ఒత్తిడిలో కూడా ధైర్యంగా ఆడే స్వభావం అతన్ని భారత బౌలర్లకు ఒక పీడకలగా మార్చింది.జో రూట్ ఇప్పటికే టెస్ట్ క్రికెట్‌లో భారత్‌పై అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌గా రికీ పాంటింగ్ (2555 పరుగులు), సచిన్ టెండూల్కర్ (2535 పరుగులు), అలిస్టర్ కుక్ (2431 పరుగులు), సునీల్ గవాస్కర్ (2483 పరుగులు) వంటి దిగ్గజాలను అధిగమించాడు. అంతేకాకుండా, భారత్‌పై అత్యధిక సెంచరీలు (10) సాధించిన ఆటగాడిగా కూడా రూట్ రికార్డు సృష్టించాడు.ఈ ఏడాది చివర్లో ఇంగ్లాండ్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. కనీసం ఒక టెస్ట్ మ్యాచ్ షెడ్యూల్ అయి ఉంది. ఈ సిరీస్‌లో జో రూట్ తన 3000 పరుగుల మైలురాయిని చేరుకోవడం దాదాపు ఖాయం. భారత గడ్డపై కూడా ఆయన మంచి రికార్డును కలిగి ఉండటం, ప్రత్యేకించి స్పిన్-ఫ్రెండ్లీ పిచ్‌లలో ఆయన ప్రదర్శన, ఈ రికార్డును మరింత సులభతరం చేస్తుంది.జో రూట్ ఈ ఘనత సాధించడం ద్వారా ఆధునిక క్రికెట్‌లోని గొప్ప బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటాడు. ఈ అద్భుతమైన ఘనతను సాధించిన తొలి ఆటగాడిగా రూట్ క్రికెట్ చరిత్రలో నిలిచిపోవడం ఖాయం. అభిమానులు ఈ క్షణం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

34 ఏళ్ల జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో సచిన్ టెండూల్కర్ ప్రపంచ రికార్డు 15,921 పరుగులతో ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి కేవలం 2,916 పరుగుల దూరంలో ఉన్నాడు. జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో విధ్వంసం సృష్టిస్తున్న వేగాన్ని పరిశీలిస్తే, అతను భారతదేశపు గొప్ప బ్యాట్స్‌మన్ సచిన్ టెండూల్కర్ 15,921 టెస్ట్ పరుగుల ప్రపంచ రికార్డును బద్దలు కొడతాడు. భారతదేశపు దిగ్గజ బ్యాట్స్‌మన్ సచిన్ టెండూల్కర్‌ను క్రికెట్ దేవుడు అని పిలుస్తారు. సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో వన్డేల్లో 18,426 పరుగులు, టెస్టుల్లో 15,921 పరుగులు చేశాడు. సచిన్ టెండూల్కర్ వన్డేల్లో 49 సెంచరీలు, టెస్టుల్లో 51 సెంచరీలు చేసిన రికార్డును కలిగి ఉన్నాడు. సచిన్ టెండూల్కర్ అన్ని ఫార్మాట్లలో 100 అంతర్జాతీయ సెంచరీలు సాధించాడు.



## ఫ్రెంచ్ ఓపెన్ 2025 విజేత కోకో గౌఫ్

### బెలారసియన్ క్రీడాకారణి సంబాలెంకాపై గెలుపు

ఫ్రెంచ్ ఓపెన్ 2025 ఫైనల్‌లో అద్భుతంగా ఆడిన క్రీడాకారిణి కోకో గౌఫ్( విజేతగా నిలిచింది. 7 జూన్ 2025న జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారిణి అరీనా సబలెంకా ను ఓడించి ట్రోఫీని ముద్దాడించింది. బెలారసియన్ క్రీడాకారిణిని 6–7(5),6–2, 6–4 స్కోర్‌లతో ఓడించి తన మొదటి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ సాధించింది. రోలాండ్ గారోస్ కోర్టులో హోరాహోరీగా సాగిన మ్యాచ్ ఆఖరి వరకు ఉత్కంఠరేపింది. గౌఫ్‌కు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్. 2023లో యూఎస్ ఓపెన్‌లో కూడా సబలెంకాను ఓడించింది. తర్వాత ఇప్పుడు మరోసారి ఆమెనే ఓడించి ఫ్రెంచ్ ఓపెన్ కైవశం చేసుకుంది. ఫ్రెంచ్ ఓపెన్ 2025 ఫైనల్ మ్యాచ్ రెండు గంటల 38 నిమిషాలు పాటు సాగింది. మొదట సెట్‌లో సబలెంకా దూకుడుగా ఆడింది. మొదట 4–1తో ఆధిక్యంలో సాధించింది. ఆ తర్వాత నుంచి తప్పులు చేయడం మొదలు పెట్టింది. ఆ తప్పులను అవకాశంగా మార్చుకున్న గౌఫ్‌కు స్కోర్‌ను గట్టిగా బదులిచ్చింది. స్కోర్‌ను సమం చేసింది. అయితే మొదటి సెట్ టై బ్రకర్‌లో సబలెంకా 7–6తో గెలిచింది. రెండో సెట్‌లో సబలెంకా మరిన్ని తప్పులు చేసింది. దీంతో వాటిని సద్వినియోగం చేసుకున్న గౌఫ్ స్పీడ్ పెంచింది. ఆ సెట్‌ను 6–2తో కైవశం చేసుకుంది. ఈ సెట్ విజయంతో మ్యాచ్‌ను మూడో సెట్‌కు వెళ్లేలా చేసింది. అయినా సరే సబలెంకా తేరుకోలేకపోయింది. తన దూకుడు కొనసాగించిన గౌఫ్ 4–0 ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత సబలెంకా పుంచుకున్నా ప్రయోజనం లేకపోయింది. గౌఫ్ ఆ సెట్‌ను తన ఖాతాలో వేసుకుంది. చివరికి ఫ్రెంచ్ ఓపెన్ కొత్త విజేతగా నిలిచింది. కోకోగౌఫ్ ఈ మ్యాచ్‌లో గట్టి పోరాటపటిమ చూపించింది. తన వేగం, డిఫెన్స్‌తో సబలెంకా శక్తిమంతమైన షాట్‌లను సమర్థంగా ఎదుర్కొంది. మొదటి సెట్‌లో కొంత ఒత్తిడికి గురైనప్పటికీ రెండో సెట్‌లో మాత్రం బలంగా పైకి లేచింది. గౌఫ్ తన సర్వీస్ మెరుగుపరుచుకొని సబలెంకా తప్పులను తనకు అనుకూలంగా మార్చుకుంది. ఈ ఫైటింగ్ స్పిరట్టే ఆమెకు రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను అదించింది. ఇది ఆమె టెన్నిస్ కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయి. విజయం సాధించిన తర్వాత గౌఫ్ భావోద్వేగంతో మాట్లాడింది. తన కుటుంబం, టీం, అభిమానులకు కృతజ్ఞతలు చెప్పింది. “నేను చాలా ఆనందంగా ఉన్నాను, ఈ విజయం నాకు ఎంత%ఖు% ప్రత్యేం” 2022లో ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌లో ఓడిపోయాను. ఆ అనుభవం ఇప్పుడు యూజ్ అయింది” అన్నారు. సబలెంకా ఈ మ్యాచ్‌లో మొదటి నుంచి స్ట్రాంగ్‌గానే ఆడింది. కానీ చేసిన తప్పులు ఆమెను వెనక్కి లాగాయి. రెండో, మూడో సెట్‌లో సర్వ్‌లో తప్పులు చేసింది. డబుల్ ఫాల్ట్‌లు చేసింది. ఈ తప్పుల వల్ల గౌఫ్‌కు బ్రేక్ పాయింట్‌లు సాధించే అవకాశం ఇచ్చింది. సబలెంకా తన శక్తిమంతమైన ఫోర్ హ్యాండ్‌ను ఉపయోగించి పోరాడింది. కానీ అనుకున్న ఫలితాలన్ని సాధించలేకపోయింది. రెండో గ్రాండ్‌స్లామ్ ఫైనల్‌లో ఓడిపోయింది . అనంతరం రన్నర్ ట్రోఫీ పట్టుకొని బోరుమని ఏడ్చేసింది. తర్వాత మాట్లాడుతూ “నేను చాలా తప్పులు చేశాను, ఈ ఫైనల్ ఓటమి జీర్ణించుకోవడం చాలా కష్టం. గౌఫ్‌కు కృతజ్ఞతలు. నీవు గట్టి పోరాట క్రీడాకారిణివి. నీకు గెలిచే అర్హత ఉంది. “అని తెలిపింది.

## టీమ్‌ఇండియా కోచింగ్ స్టాఫ్‌లో కీలక మార్పు

### సోహమ్ దేశాయ్ స్థానంలో అడ్రియన్ లే రౌక్స్ నియామకం

ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ నేపథ్యంలో టీమ్‌ఇండియా కోచింగ్ స్టాఫ్‌లో బీసీసీఐ కీలక మార్పు చేసింది. 2027 డబ్ల్యూటీసీకి ఈ సిరీస్ కీలకం కానున్న క్రమంలో స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్‌ను మార్చింది. ప్రస్తుతం ఈ బాధ్యతల్లో ఉన్న సోహమ్ దేశాయ్ స్థానంలో సౌతాఫ్రికాకు చెందిన అడ్రియన్ లే రౌక్స్‌ను నియమించింది. ఆయన తాజాగా ఇంగ్లాండ్‌లో టీమ్‌ఇండియా జట్టుతో చేరారుప్లేయర్ల స్ట్రెంత్ అండ్ కండీషనింగ్‌లో అడ్రియన్ లే రౌక్స్‌కు మంచి అనుభవమే ఉంది. అడ్రియన్ గతంలోనూ భారత జట్టుకు సేవేలందించారు. 2022 జనవరి–2003 మే వరకు ఇదే బాధ్యతల్లో పని చేశారు. దీంతోపాటు ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్‌కు గత ఆరేళ్లుగా కండీషనింగ్ కోచ్‌గా వ్యవహరించారు. ఆటగాళ్లతో వివిధ రకాల వ్యాయామాలు చేయిస్తూ పురోగతిని పర్యవేక్షించారు. సలహాలు, న్యూట్రిషన్ గైడెన్స్‌తో ప్లేయర్లు ఫిట్‌నెస్ మెరుగుపర్చుకునేందుకు కృషి చేశారు. అంతేకాకుండా ఈ ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఫైనల్ అర్హత కూడా సాధించింది. దీంతో మరోసారి అడ్రియన్ భారత్ జట్టుకు స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్‌గా పనిచేసే ఛాన్స్ దక్కింది. కాగా, జూన్ 20న ఇంగ్లాండ్–భారత్ టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో భారత్ ఐదు మ్యాచ్‌లు ఆడనుంది. ఈ సిరీస్‌కు టీమ్‌ఇండియా ప్లేయర్ల బృందం ఇప్పటికే ఇంగ్లాండ్‌లో దిగింది. అయితే రోహిత్, విరాట్, రవిచంద్రన్ అశ్విన్ ఇటీవల టెస్టు ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో టీమ్‌ఇండియా ఈసారి కుర్రాళ్లతో కనిపిస్తుంది. యంగ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్‌ను ఏ విధంగా ఎదుర్కొంటుంది అనేది ఆసక్తికరంగా మారింది.





## తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఓపెనర్ గా యశస్వి జైస్వాల్!!

ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ జూన్ 20 నుంచి లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో జరుగుతుంది. ఇంగ్లాండ్ జట్టు గడ్డితో కూడిన ఆకుపచ్చ టాప్ పిచ్‌ను సిద్ధం చేయవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితిలో, భారత యువ బ్యాట్స్‌మెన్స్ ఇంగ్లీష్ ఫాస్ట్ బౌలర్ల స్వింగ్, సీమ్‌కు వ్యతిరేకంగా ఇబ్బంది పడుతుండటం తప్పదని తెలుస్తోంది. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ జట్ల మధ్య స్వింగ్, సీమ్ బౌలింగ్ అతిపెద్ద అంశం అవుతుంది. ఇది సిరీస్‌లో ఇంగ్లండ్ ఆధిపత్యాన్ని చాలా వరకు స్పష్టం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగే తొలి టెస్ట్ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ కేఎల్ రాహుల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించవచ్చు. కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ తమ తుఫాన్ బ్యాటింగ్‌తో టీమ్ ఇండియాకు దూకుడుగా ఆరంభం ఇవ్వగలరు. ఇటువంటి పరిస్థితిలో, అభిమన్యు ఈశ్వరన్ ప్లేయింగ్ ఎలెవన్ నుంచి దూరంగా ఉండాల్సి ఉంటుంది. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగే తొలి టెస్ట్ మ్యాచ్‌లో, కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ కరుణ్ నాయర్ 3వ స్థానంలో బ్యాటింగ్‌కు రావొచ్చు. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ 4వ స్థానంలో బ్యాటింగ్‌కు రావొచ్చు. రిషబ్ పంత్‌కు 5వ స్థానంలో బ్యాటింగ్ బాధ్యత అప్పగించనున్నారు. రిషబ్ పంత్ వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మన్‌గా ఆడనున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, సాయి సుదర్శన్ ప్లేయింగ్ ఎలెవన్ నుంచి దూరంగా ఉండాల్సి ఉంటుంది. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగే తొలి టెస్ట్ మ్యాచ్‌లో ధ్రువ్ జురెల్‌కు 6వ స్థానంలో అవకాశం లభించవచ్చు. రవీంద్ర జడేజా తన స్పిన్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌తో టీమ్ ఇండియాను బలోపేతం చేయనున్నాడు. రవీంద్ర జడేజా ఏకైక స్పిన్నర్‌గా ఆడితే, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ ఎలెవన్ నుంచి దూరంగా ఉండాల్సి ఉంటుంది. ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్‌గా శార్దూల్ ఠాకూర్‌కు ప్లేయింగ్ ఎలెవెన్‌లో అవకాశం ఇవ్వవచ్చు. శార్దూల్ ఠాకూర్ బంతిని స్వింగ్ చేయడంలో నిపుణుడు. శార్దూల్ ఠాకూర్ ఇంగ్లాండ్‌లో 4 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 10 వికెట్లు పడగొట్టాడు. ఇలాంటి పరిస్థితిలో, నితీష్ రెడ్డి ప్లేయింగ్ ఎలెవెన్ నుంచి బయటకు వెళ్లాల్సి ఉంటుంది.జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ ఫాస్ట్ బౌలర్లుగా టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు సంపాదించవచ్చు. ఇటువంటి పరిస్థితిలో ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్‌దీప్‌లు ప్లేయింగ్ ఎలెవెన్ నుంచి దూరంగా ఉండాల్సి ఉంటుంది.

## ఎమోషనల్ అయిన ఎంపీ ప్రియా సరోజ్

క్రికెటర్ రింకూ సింగ్, ఎంపీ ప్రియా సరోజ్ ల ఎంగెజ్ మెంట్ లక్నోలోని ఫైవ్ స్టార్ హొటల్ లో జరిగింది. ఈ నేపథ్యంలో ఎంపీ ప్రియా సరోజ్ స్టేజీ మీద ఒక్కసారిగా ఎమోషనల్ అయ్యారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది. భారత్ క్రికెట్ టీమ్ 20 స్పెషలిస్ట్.. ఎంపీ ప్రియా సరోజ్ ల నిశ్చితార్థం వేడుకకు... 300 ల మంది వరకు వీఐపీలు హాజరయ్యారు. మరోవైపు ఈ జంట పెళ్లి నవంబర్ 18న వారాణాసిలో జరగనుంది. అయితే.. నిశ్చితార్థ వేడుకకు.. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఎంపీ డింపుల్ యాదవ్,



ఎంపీ జయా బచ్చన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అదే విధంగా.. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా కూడా హాజరయ్యారు. మరోవైపు రింకూ సింగ్ ఫ్రెండ్స్.. మాజీ క్రికెటర్లు ప్రవీణ్ కుమార్, పియూష్ చావ్లా, యూపి రంజీ జట్టు కెప్టెన్ ఆర్యన్ జుయల్ వేడుకకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఎంగెజ్ మెంట్ వేడుకలో కొత్తజంట.. స్టేజీ మీద ఉంగరం మార్చుకున్నారు. ఈ క్రమంలో ఎంపీ ప్రియా సరోజ్ ఒక్కసారిగా ఎమోషనల్ అయ్యింది. స్టేజీ మీదనే ఆనందంతో కన్నీళ్లను పెట్టుకుంది. ఆమెకు కాబోయే భర్త.. రింకూ సింగ్ ప్రేమతో దగ్గరకు తీసుకుని మరీ ఓదార్చాడు. ఈ ఆనందకర సమయం కోసం ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నట్లు ప్రియా సరోజ్ తండ్రి.. కెరాకట్ ఎమ్మెల్యే తూఫానీ సరోజ్ సైతం భావోద్వేగానికి గురయ్యారు. వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలిపారు. నిశ్చితార్థంకు హాజరైన వారంతా.. కొత్త జంటకు ప్రత్యేకంగా విషేస్ చెప్పారు. ప్రస్తుతం ఎంపీ ప్రియా సరోజ్ ఎమోషనల్ వీడియో నెట్టింట వైరల్గా మారింది.

## భవిష్యత్తులో టీమిండియా కెప్టెన్ గా శ్రేయస్

### పరిశీలిస్తున్న బీసీసీఐ అధికారులు

ఐపీఎల్ 2025 శ్రేయాస్ అయ్యర్ కు చిరస్మరణీయమైనది. పంజాబ్ కింగ్స్ కు తన కెప్టెన్సీలో అయ్యర్ తొలిసారి ట్రోఫీని అందుకోలేకపోవచ్చు. కానీ ఆ జట్టు 11 సంవత్సరాల తర్వాత టైటిల్ మ్యాచ్ లోకి అడుగుపెట్టింది. అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ ప్రత్యర్థి జట్లపై దూకుడుగా ఆడింది. కెప్టెన్సీతో పాటు, అయ్యర్ బ్యాటింగ్ తో కూడా దూకుడు ప్రదర్శించాడు. పంజాబ్ తరపున బ్యాట్ నుండి అయ్యర్ అత్యధిక పరుగులు చేశాడు. శ్రేయాస్ 17 మ్యాచ్ లలో 604 పరుగులు చేశాడు. తన అద్భుతమైన ప్రదర్శనకు బీసీసీఐ పెద్దలు కూడా ఫిదా అయ్యారట. అందుకే అయ్యర్ కు త్వరలో బహుమతిని అందించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఐపీఎల్ లో వరుసగా రెండు సీజన్లు బాగా కెప్టెన్ గా వ్యవహరించడం ద్వారా టీం ఇండియా తదుపరి కెప్టెన్ అయ్యే రేసులో అయ్యర్ పేరును కూడా పరిశీలించాలని బీసీసీఐ అధికారులు చర్చించుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది మాజీ క్రికెటర్ల శ్రేయర్ అయ్యర్ కు టీమిండియాను నడిపించే సత్తా ఉందంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఐపీఎల్ లో మూడు వేర్వేరు జట్లను ఫైనల్ కు చేర్చిన ఏకైక కెప్టెన్ శ్రేయస్ అయ్యర్. ఢిల్లీ క్యాపిటల్స్ తోపాటు కేకేఆర్, పంజాబ్ ను అయ్యర్ ఫైనల్ కు చేర్చాడు. కేకేఆర్ టైటిల్ కూడా అందుకునేలా చేశాడు. ఐపీఎల్ 2025 మెగా వేలం ముంగిట కేకేఆర్ ను



అయ్యర్ వదిలేయడంతో పంజాబ్ పర్యవేక్షణలో శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపేలా తన ఆటను ప్రదర్శించాడు. అటు బ్యాటర్ గా ఇటు కెప్టెన్ గా తన సత్తాఏంటో క్రికెట్ ప్రపంచానికి చూపించాడు. ఐదుగురు అనామక ఆటగాళ్లతో పంజాబ్ ను ఫైనల్ కు చేర్చిన క్రెడిట్ అయ్యర్ కే దక్కుతుంది. ఫైనల్లో ఓడినప్పటికీ శ్రేయస్ బ్యాటింగ్ లోనూ విఫలమవ్వడంతో పంజాబ్ కు ఓటమి అనివార్యమైంది. అయినా ఆఖరి బంతి వరకు ఆ జట్టు పోరాడి 6 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఫైనల్లోనూ అయ్యర్ కెప్టెన్సీని చూసి అంతా ఫిదా అయ్యారు. ముఖ్యంగా జోష్ లో ఉన్న ఆర్సీబీ బ్యాటర్లను కట్టడి చేయడంలో శ్రేయస్ సక్సెస్ అయ్యాడు. ఈ క్రమంలోనే అయ్యర్ కెప్టెన్సీ పై ఇప్పుడు జోరుగా చర్చ సాగుతోంది. ఇంగ్లండ్ పర్యటనలో శుభ్ మన్ గిల్ తేలిపోతే..అయ్యర్ కు ఛాన్స్ దక్కడం ఖాయం.

## 6,6,6,6,6.. ఒకే ఓవర్లో 5 సిక్సర్లు!

ఐపీఎల్ 2025 ముగిసిన తర్వాత కూడా దేశంలో టీ20 క్రికెట్ ఉత్సాహం కొనసాగుతోంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అనేక క్రికెట్ లీగ్‌లు జరుగుతున్నాయి. వాటిలో ఒకటి మహారాష్ట్రలో కూడా జరుగుతోంది. ఈ లీగ్‌లో ఒక బ్యాటర్ వరుసగా 5 సిక్సర్లు కొట్టి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ బ్యాటర్ మరెవరో కాదు.. దివ్యాంగ్ హింగనేకర్. ఈ ప్లేయర్ ఒకే ఓవర్లో వరుసగా 5 సిక్సర్లు బాదాడు.రత్నగిరి జెట్స్ తరఫున ఆడుతూ దివ్యాంగ్ హింగనేకర్ ఈ ఘనత సాధించాడు. మహారాష్ట్ర ప్రీమియర్ 2025లో భాగంగా రత్నగిరి జెట్స్, కొల్హాపూర్ టస్కర్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో



రత్నగిరి మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. జట్టుకు ఆరంభం అంతగా కలిసి రాలేదు. కేవలం 3 పరుగులకే 4 వికెట్లు పడిపోయాయి. దీంతో మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు జట్టును ఆదుకున్నారు. కెప్టెన్ అజీమ్ ఖాజీ, దివ్యాంగ్ హింగానేకర్ కలిసి 92 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దివ్యాంగ్ కేవలం 26 బంతుల్లో 58 పరుగులు చేశాడు. దివ్యాంగ్ హింగనేకర్ 6 సిక్సర్లు, 2 ఫోర్లు బాదాడు. ఒకే ఓవర్‌లో వరుసగా 5 సిక్సర్లను బాది దివ్యాంగ్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దివ్యాంగ్ హింగనేకర్ 11వ ఓవర్లో అధర్వ డక్వే వేసిన మొదటి 5 బంతుల్లో 5 సిక్సర్లు బాదాడు. దివ్యాంగ్ ఆరో సిక్స్ కొట్టడంలో విఫలమయ్యాడు. కానీ ఈ ఓవర్లో రత్నగిరి జెట్స్ జట్టుకు 32 పరుగులు వచ్చాయి. దివ్యాంగ్ రెచ్చిపోవడంతో అధర్వ డక్వే ఈ మ్యాచ్ లో ఎక్కువగా పరుగులు సమర్పించుకోవాల్సి వచ్చింది. అధర్వ 4 ఓవర్లలో 61 పరుగులు ఇచ్చాడు. దివ్యాంగ్ హింగనేకర్ దేశవాళీ క్రికెట్‌లో మహారాష్ట్ర క్రికెట్ జట్టు తరఫున ఆడతాడు. మహారాష్ట్ర జట్టుకు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్. దివ్యాంగ్ హింగనేకర్ మహారాష్ట్ర తరఫున మూడు ఫార్మాట్లలో ఆడాడు. అతను ఇప్పటివరకు 40 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 297 పరుగులు చేసి, 30 వికెట్లు కూడా తీశాడు.

# జూన్ 27న రాబోతోన్న 'కన్నప్ప'ను ఆశీర్వదించండి.. గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో డా. మోహన్ బాబు

'కన్నప్ప' కథను మరోసారి చెప్పరా అని శివుడు నన్ను ఎన్నుకున్నాడని నేను భావిస్తున్నా – గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విష్ణు మంచు

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' విడుదలకు సిద్ధమవుతోంది. డాక్టర్ ఎం. మోహన్ బాబుతో పాటుగా ఈ చిత్రంలో విష్ణు మంచు, ప్రీతి ముకుందన్, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, ముఖేష్ రిషి, కాజల్ అగర్వాల్ ముఖ్య పాత్రల్లో నటించారు. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై డా. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. జూన్ 27వ తేదీన ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ వేగవంతం చేసిన టీమ్ జూన్ 7న గుంటూరులో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో..

డా. మోహన్ బాబు మాట్లాడుతూ .. 'మా అమ్మకి పుట్టుకతో రెండు చెవులు వినిపించేవి కావు. అందరూ నా వాయిస్‌ని మెచ్చుకుంటుంటే ఆ మాటలు మా తల్లికి వినిపిస్తే ఎంత బాగుండేది అనుకునేవాడిని. జీవితంలో భయం అనేది ఉండకూడదు, తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడకూడదు, మా విద్యాలయాల్లో విద్యార్థులకు అదే నేర్పిస్తున్నాను. కన్నప్ప సినిమాని ఆ పరమేశ్వరుడు ఆశీర్వదించాడు. దాదాపు ఏడెనిమిది సంవత్సరాలు కష్టపడి ఈ సినిమా తీశాము. నా బిడ్డ ఎంత కష్టపడ్డాడు.. ఎలా ఈ సినిమా తీసాడు అనేది నేను చెప్పదలచుకోలేదు. సినిమానే మాట్లాడుతుంది. నా కంటే చిన్నవాడు, నా భావ ప్రభాస్ కు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మేమిద్దరం బావా బావా అని పిలుచుకుంటాం. మా మధ్య ఎన్నో ఏళ్ళ అనుబంధం ఉంది. మానవత్వం, మంచి హృదయం ఉన్నవాడు ప్రభాస్. ఇండియాలోనే కాదు, వరల్డ్ వైడ్ గా ఉన్న టాప్ హీరోలలో ప్రభాస్ ఒకడు. సినిమాలో నటించాలని కోరిన వెంటనే ఓకే చెప్పారు. ఆయన వందేళ్లు క్షేమంగా ఉండాలి. మోహన్ లాల్ వర్సటైల్ యాక్టర్. భారతం గర్వించదగ్గ నటుడు. ఈ మధ్యనే మలయాళంలో ఆయన నటించిన రెండు సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. కన్నప్పలో చేయమని అడిగిన వెంటనే చేస్తానని అన్నారు. శరత్ కుమార్, అక్షయ్ కుమార్, బ్రహ్మానందం.. ఇలా అందరినీ ఆ భగవంతుడే ఈ సినిమాలోకి రప్పించాడు. ప్రభుదేవా డ్యాన్స్ మాస్టర్‌గా ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నారు. ఎన్నో సినిమాల్లో నాకు డ్యాన్స్ అంటే ఏంటో నేర్పించారు. జూన్ 27న రాబోతోన్న 'కన్నప్ప'ను ఆశీర్వదించండి' అని అన్నారు.

విష్ణు మంచు మాట్లాడుతూ .. 'కన్నప్ప ఫస్ట్ రోడ్ షో గుంటూరులోనే జరిగింది. మాకు మెమరబుల్ గా నిలిచిపోయింది. ఈ సినిమా తీయడానికి, నేను ఇక్కడ నిలబడటానికి చాలామంది సాయం చేసారు. నాకు మా నాన్న దేవుడు.. ఆయన లేకపోతే నేను లేను. అందుకే మా నాన్నకి ముందుగా థ్యాంక్స్ చెప్పాలి. ఈ జర్నీ స్టార్ట్ చేసినప్పటి నుంచి నిన్నటి వరకూ కూడా బ్రహ్మానందం గారు ఈ సినిమా విషయంలో ధైర్యం చెబుతూనే ఉన్నారు. నాకు ఫోన్ చేసి సినిమా బ్రహ్మాండంగా ఉంటుంది.. ధైర్యంగా ఉండమని ప్రతీ నిమిషం చెబుతూ వచ్చారు. ప్రభుదేవా ఒక కొరియోగ్రాఫర్‌గా, నటుడిగా, డైరెక్టర్‌గా సక్సెస్ చూసారు. ఆయన పనులన్నీ మానుకొని కన్నప్ప సినిమాకి మూడు పాటలు చేయాల్సిన అవసరం లేదు. అయినా మా కోసం చేశారు. అందుకు ఆయనకు ధన్యవాదాలు. ముఖేష్ రిషి, శివ బాలాజీ, రఘుబాబు.. ప్రతీ ఒక్కరికి పేరు పేరునా థ్యాంక్స్. డైరెక్టర్ ముఖేష్ సింగ్ భాష రాకపోయినా 'కన్నప్ప' సినిమా చేయడానికి వెంటనే ఒప్పుకున్నారు. సినిమా ఎప్పుడు చేస్తామో తెలియకుండానే 2017లోనే ఈ ప్రాజెక్ట్ చేయడానికి మ్యూజిక్ డైరెక్టర్ ఒప్పుకున్నారు. ఇది శివాజ్ఞ. ఎవరెవరు ఈ సినిమాలో పనిచేయాలి అనేది శివాజ్ఞతోనే జరిగింది. నా మిత్రుడు ప్రభాస్‌కి నేను ఎప్పటికీ రుణపడి ఉంటా. అతను కన్నప్ప సినిమా చేయడానికి కారణం.. నాన్న మీద ఆయనకు ఉన్న ప్రేమ, గౌరవం. నాన్న కోసం ప్రభాస్ ఈ సినిమా చేసారు కానీ, నాకోసం చేయలేదు. అతనికి ఈ క్యారక్టర్ చేయాల్సిన అవసరం లేదు. ఈ కాలంలోనూ పెద్దల పట్ల గౌరవం, స్నేహానికి విలువ ఉందనడానికి ప్రభాస్ ఒక ఉదాహరణ. మీరందరూ అతని స్టార్ డమ్‌ని కాదు, అతని వ్యక్తిత్వాన్ని ప్రేమించండి. మోహన్ లాల్ ఒక మహా నటుడు. జీవితంలో ఒక సందర్భంలో మనందరికీ దేవుడు నిజంగానే ఉన్నాడా అనే డౌట్ ఉంటుంది. అక్కడి నుంచే భక్తి పుడుతుంది. దేవుడికి దాసోహం అవుతాం. కన్నప్ప సినిమా కూడా అంతే. ఈ ప్రయాణం ఒక వ్యక్తిగా నన్ను చాలా మార్చింది. దాదాపు 50 ఏళ్ళ తర్వాత కన్నప్ప కథను చిత్రీకరించాం. యాభై ఏళ్ల తర్వాత కన్నప్ప కథను మరోసారి చెప్పరా అని శివుడు నన్ను ఎన్నుకున్నాడని నేను భావిస్తున్నా. కన్నప్పను ఎన్నో సంవత్సరాలుగా ఒక బిడ్డగా చూసుకున్నాం. జూన్ 27న మీ ముందుకు తీసుకొస్తున్నాం. అందరూ ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు.



బ్రహ్మానందం మాట్లాడుతూ .. ''కన్నప్ప' చిత్రంలో విష్ణు బాబు అద్భుతంగా ఉన్నారు. ప్రతీ విషయాన్ని ఆయన మానిటర్‌లో చూసుకునే వారు. గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. నిర్మాతగా మోహన్ బాబు పేరు ఉంటుంది.. కానీ నిర్మాతగా, హీరోగా విష్ణు చాలా కష్టపడ్డారు. మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, శరత్ కుమార్ వంటి వారు అద్భుతంగా నటించారు. ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

రఘు బాబు మాట్లాడుతూ .. 'కన్నప్ప సినిమా ఒక రేంజ్. ఈ సినిమాను కనువిందు చేసేలా న్యూజిలాండ్ లో తీశారు. అబ్బురపరిచే లొకేషన్స్ లో తీశారు. కామెడీ, యాక్షన్, ఎంటర్ టైన్ మెంట్ అన్నీ కలిసి ఉండే భక్తి సినిమా కన్నప్ప. ఈ సినిమా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ షూటింగ్ లో బాగా ఎంజాయ్ చేశాం. సినిమా చూశాక మీరు కూడా ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

శివ బాలాజీ మాట్లాడుతూ .. 'ఈ కన్నప్ప సినిమా తరతరాలు నిలిచి ఉంటుంది. మనం కలియుగంలో ఉన్నాం. కొందరు ఇన్ఫ్లుయన్సర్స్ నెగెటివ్ టాక్ స్ప్రెడ్ చేస్తున్నారు. దేవుణ్ణి ఒక్కటే కోరుకుంటున్నా.. అలా నెగెటివ్ టాక్ స్ప్రెడ్ చేసే వారిని భస్మం చేసే శక్తి మాకివ్వండి' అన్నారు.

బిగ్ బాస్ ఫేమ్ కౌశల్ మాట్లాడుతూ .. 'కన్నప్ప సినిమాలో మని క్యారెక్టర్ నాకు ఇచ్చారు. ఇది నాకో అద్భుత అవకాశం. ఈ అద్భుతమైన క్యారెక్టర్ నాకు ఇచ్చినందుకు విష్ణు గారికి, మోహన్ బాబు గారికి ధన్యవాదాలు. న్యూజిలాండ్ లో షూటింగ్ జరుగుతున్న సమయంలో మోహన్ బాబు గారు యూనిట్ అందరినీ కంటికి రెప్పలా చూసుకున్నారు. మమ్మల్ని అందరినీ కన్నబిడ్డల్లా చూసుకున్నారు మోహన్ బాబు గారు. ఇప్పటికి 3 – 4 కన్నప్ప సినిమాలు వచ్చాయి కానీ ఈ కన్నప్ప సినిమా యూత్ అందరికీ అవసరమయ్యే సినిమా. అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయండి' అన్నారు.



## గ్రాండ్‌గా కాస్మో డెంటల్ గ్రూప్ ఫ్రాంచైజీ ప్రారంభోత్సవం

హైదరాబాద్ : భారతదేశంలో ప్రైవేట్ ప్రాక్టీస్ డెంటిస్ట్రీని విప్లవాత్మకంగా మార్చాలనే దృష్టితో వేగంగా విస్తరిస్తున్న డెంటల్ కేర్ నెట్‌వర్క్‌లలో ఒకటైన కాస్మో డెంటల్ గ్రూప్.. హైదరాబాద్‌లో ఈ రోజు తన కొత్త ఫ్రాంచైజీని ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ వేడుకకు నారాయణఖేడ్ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డాక్టర్ సంజీవ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరితోపాటు గౌరవ అతిథిగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (IDA) తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ నరసింహ స్వామి పాల్గొన్నారు. అలాగే హైదరాబాద్‌లోని పలువురు సీనియర్ డెంటిస్టులు, విద్యావేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాస్మో డెంటల్ గ్రూప్ తన ప్రత్యేకమైన FOFO (ఫ్రాంచైజీ-ఓన్డ్, ఫ్రాంచైజీ-ఆపరేటెడ్) మోడల్ కింద హైదరాబాద్‌లో 5 కొత్త ఫ్రాంచైజీ క్లినిక్‌లను అధికారికంగా ప్రారంభించినట్లు ప్రకటించింది.

ప్రముఖ డెంటల్ వైద్యులు ఇప్పుడు కాస్మో డెంటల్ గ్రూప్‌లో భాగమయ్యారు :

డాక్టర్ అరవింద్ యూడీ, అమీర్‌పేట – వేలకొద్దీ విజయవంతమైన ఇంప్లాంట్‌లతో ప్రసిద్ధి చెందిన ఇంప్లాంటాలజిస్ట్.

ప్రొఫెసర్ డాక్టర్ భద్ర రావు, బోడుప్పల్ – అత్యంత గౌరవనీయ మైక్రోఎండోడాంటిస్ట్ మరియు విద్యావేత్త.

డాక్టర్ అజయ్ మోహన్, అత్తపూర్ – పిల్లల డెంటల్ కేర్‌లో పేరొందిన పీడోడాంటిస్ట్.

డాక్టర్ సునీల్ మంగళం, మెహిదీపట్నం – ప్రసిద్ధ క్లినికల్ ప్రాక్టీస్ ఉన్న సీనియర్ మైక్రోఎండోడాంటిస్ట్.

డాక్టర్ అర్చన, నల్లగండ్ల – డిజిటల్ డెంటిస్ట్రీ పట్ల అభిరుచి ఉన్న ఉత్సాహవంతమైన క్లినిషియన్.ఈ సందర్భంగా కాస్మో డెంటల్ గ్రూప్ డైరెక్టర్ మాట్లాడుతూ ''కాస్మో కేవలం ఒక ఫ్రాంచైజీ కాదు, ఇది భారతదేశంలోని అత్యుత్తమ క్లినికల్ నిపుణులను ఒక చోట చేర్చే బ్రాండ్. అత్యాధునిక టెక్నాలజీతో పేషెంట్స్‌కు ఉత్తమ సౌకర్యాలను అందించడమే మా లక్ష్యం. ఇండియన్ డెంటిస్ట్రీలో ఇది కొత్త అధ్యాయానికి దారి తీస్తుంది' అని అన్నారు.
ఈ సందర్భంగా నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకలో కాస్మో డెంటల్ యొక్క క్లినికల్ మాస్టర్‌షిప్ ప్రోగ్రామ్ నుండి గ్రాడ్యుయేట్ అయిన కొత్త బ్యాచ్‌ను కూడా సన్మానించారు. యంగ్ డెంటిస్ట్‌లకు అడ్వాన్స్డ్ క్లినికల్ ట్రైనింగ్ ఇస్తోంది కాస్మో డెంటల్ గ్రూప్. కాస్మో డెంటల్ గ్రూప్ భారతీయ డెంటిస్ట్రీలో కొత్త ఒరవడిని సృష్టించడానికి కట్టుబడి ఉంది.

## సరికొత్త కథాంశంతో.. సరికొత్తగా 'పయనం' చిత్రం ప్రారంభం

రోటి కపడా రొమాన్స్ చిత్రంతో కథానాయకుడిగా తనకంటూ ఓ గుర్తింపు పొందిన సుప్రజ్ హీరోగా, 'జనక అయితే గనక' చిత్రంలో తన అభినయంతో మెప్పించిన సంగీర్తన విపిన్ నాయికగా నటిస్తున్న నూతన చిత్రం 'పయనం' ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.



ఛాయచిత్రాలు పతాకంపై చందురామ్ దర్శకత్వంలో స్వర్ణ కమల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ క్లాప్ నివ్వగా, నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె కెమెరా స్విచాన్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'ఇదొక కొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న చిత్రమిది. డ్రామా సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేసే అంశాలు చాలా ఉంటాయి. అవసరాల శ్రీనివాస్ మా చిత్రంలో ఓ ముఖ్యపాత్రలో కనిపిస్తారు. అంతేకాదు ప్రతి పాత్ర ఎంతో సహజంగా ఉంటుంది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ "ఈతరం ప్రేక్షకులు మెచ్చే అంశాలతో రూపొందుతున్న ఓ వైవిధ్యమైన చిత్రమిది. మంచిర్యాల, తమిళనాడు, ఒరిస్సా పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ పూర్తిచేస్తాం. జూలై 7 నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం' అన్నారు. సుప్రజ్, సంగీర్తన విపిన్, అవసరాల శ్రీనివాస్, రఘు కుంచె ఆమని, మైమ్ మధు, మెహబూబ్ భాషా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచనా సహకారం, మాటలు, స్క్రీన్‌ప్లే: వీరా రెడ్డి, సతీష్ కుమార్ మూల, డీఓపీ: షోయబ్, సంగీతం: రఘు కుంచె, ఆర్ట్: రాజశేఖర్, కాస్ట్యూమ్ డిజైనర్: రూమ్ జైన్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: పి.భరత్ రెడ్డి, కథ_దర్శకత్వం: చందురామ్, నిర్మాత: స్వర్ణ కమల, బ్యానర్: ఛాయచిత్రాలు

## తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ప్రముఖ నిర్మాత సునీల్ నారంగ్

తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ గా ప్రముఖ నిర్మాత సునీల్ నారంగ్ ఎన్నికయ్యారు. ఈ రోజు హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో కొత్తగా ఎన్నికైన పాలక మండలిని ప్రకటించారు. వైస్ ప్రెసిడెంట్స్‌గా రవీంద్ర గోపాల, ఉదయ్ కుమార్ రెడ్డి కె, సెక్రటరీగా శ్రీధర్ వి ఎల్, జాయింట్ సెక్రటరీగా చంద్ర శేఖర్ రావు జే, ట్రెజరర్ గా సత్యన్నారాయణ గౌడ్.బి ఎన్నికయ్యారు. వీరితో పాటు 15 మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ని ప్రకటించారు.



ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ సునీల్ నారంగ్ మాట్లాడుతూ.. అందరికీ థాంక్ యూ. తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ గా నన్ను ఎన్నుకున్న అందరికీ ధన్యవాదాలు. ఐ విల్ డూ మై బెస్ట్'అన్నారు సెక్రటరీ శ్రీధర్ మాట్లాడుతూ.. ఇది 80వ జనరల్ బాడీ మీటింగ్. ది ఓల్డెస్ట్ ఛాంబర్. 80 ఏళ్ల క్రితం ఈ ఛాంబర్ పెట్టారు. నన్ను సెక్రటరీగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు. పరిశ్రమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను'అన్నారు. జెమినీ కిరణ్ మాట్లాడుతూ.. సునీల్ అండ్ టీం కి ఆల్ ది వెరీ బెస్ట్. కొత్తగా ఎన్నికైన సభ్యులందరికీ శుభాకాంక్షలు'తెలిపారు. సురేష్ బాబు మాట్లాడుతూ....తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులందరికీ నా బెస్ట్ విషెస్. ఇది వన్ ఆఫ్ ది ఓల్డెస్ట్ ఛాంబర్. సునీల్ అండ్ టీం కి ఆల్ ది వెరీ బెస్ట్'అన్నారుకె ఎల్ దామోదర్ ప్రసాద్.. అందరికి నమస్కారం. ఇది వెరీ హ్యాపీ అకేషన్. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కొత్తగా ఎన్నికైన టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు.

## చిరంజీవి సినిమాలో శ్రీలీల ఐటమ్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి.. దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో.. నటిస్తున్న కొత్త ఫ్యామిలీ ఎంటర్టైనర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'విశ్వంభర' తర్వాత చిరు మరోసారి తన ఫ్యామిలీ ఆడియెన్స్‌ని ఆకట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ సినిమాకి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. మెగా అభిమానులకి మంచి గుడ్ న్యూస్ ఏమిటంటే – ఈ సినిమాలో ఓ స్పెషల్ కిస్సిక్ సాంగ్ ప్లాన్ చేశారు..అది కూడా యంగ్ డాన్స్ సెన్సేషన్ శ్రీలీలతో కలిసి చిరంజీవి స్టెప్పులేయబోతున్నారన్న మాట ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

'పుష్ప 2' సినిమాలో తన డాన్స్‌తో ప్రేక్షకులని అలరించిన శ్రీలీల ఇప్పుడు చిరంజీవి లాంటి డ్యాన్సింగ్ లెజెండ్‌తో కలిసి.. ఓ ప్రత్యేక సాంగ్‌కి స్టెప్పులేయనుందని టాక్. దీనితో అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. చిరు డాన్స్ అంటేనే అదొక ఫెస్టివల్. అలాంటి డ్యాన్స్ మాస్టర్‌తో శ్రీలీల జతకడతే ఆ పాట థియేటర్లలో ఓ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అయిపోవడం ఖాయం.ఈ పాటను సంగీత దర్శకుడు భీమ్స్ Ceciroleo ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే ఫోక్ సాంగ్స్‌తో హిట్‌ల హవా చూపిస్తున్న ఆయన, ఈ సినిమా కోసం ఓ మాస్ బీట్‌ను సిద్ధం చేస్తున్నారట. ఆ మాస్ బీట్‌పై చిరు ఎనర్జిటిక్ డ్యాన్స్, శ్రీలీల స్టైలిష్ మూవ్స్ కలిస్తే ఇంకేముంటుంది – తెరపై మరో సెన్సేషన్ ఖాయం. ఈ సినిమా ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. చిరంజీవి కూతురు సుష్మిత ఈ సినిమాలో సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సంక్రాంతి 2026 విడుదలకు ప్లాన్ చేస్తుండగా, ఈ స్పెషల్ సాంగ్ అప్‌డేట్ త్వరలోనే అధికారికంగా వెలువడనుంది.ఈ కాంబినేషన్‌పై భారీ అంచనాలు ఉండగా, చిరు–శ్రీలీల డ్యాన్స్ వీడియో థియేటర్‌ల్లో పండగలా మారనుంది!
మరోపక్క.. చిరంజీవి విశ్వంభర చిత్రం.. ఆలస్యం అవుతూనే వస్తోంది. ఈ సినిమా ఈ సంవత్సరం సంక్రాంతికి విడుదల కావలసి ఉండగా.. సినిమా VFX పైన.. టీజర్ విరుదల తర్వాత.. ఎన్నో విమర్శలు రావడం వల్ల.. ఈ చిత్రం VFX మొత్తం మళ్ళీ రీ చేస్తున్నారు అనే వార్తలు వైరల్ అవుతున్నాయి. మరి ఈ సినిమా ఇవన్నీ ముగించుకొని ఎప్పటికీ విడుదల అవుతుందో వేచి చూడాలి.





## మార్కో' తరువాత షరీఫ్ మహమ్మద్ నిర్మిస్తున్న మ్యాసీవ్ ప్రాజెక్ట్ 'కట్టలన్' కీలక పాత్రలో సునీల్

బిగ్గెస్ట్ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మార్కో విజయం తర్వాత క్యూబ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత షరీఫ్ మహమ్మద్, తన తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా కట్టలన్ ను అనౌన్స్ చేశారు. ఇది పాన్-ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న హై-యాక్షన్ థ్రిల్లర్. ప్రముఖ నటుడు ఆంటోనీ వర్గీస్ (పేపే) హీరోగా నటిస్తున్నారు. దర్శకత్వం పౌల్ జార్జ్.
ఈ చిత్రంలో కీలక పాత్రలో సునీల్ నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. సునీల్ స్టయిలీష్ లుక్ లో కనిపిస్తున్న అనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది.ఈ మూవీకి కాంతార 2 ఫేం అజనీష్ లోకనాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ సంచలనంగా మారింది. వర్షంలో తడిచిన పేపే, చుట్టూ పడి ఉన్న మృతదేహాలు, ఏనుగు దంతాల మధ్య నిలబడి వుండటం కథలో ఉండబోయే వైలెన్స్ సూచిస్తోంది. మార్కో స్థాయిని మించి ఉండబోతోందని సంకేతాలు ఇస్తోంది.జైలర్, లియో, జవాన్, కూలీ లాంటి చిత్రాలకు టైటిల్ ఫాంట్స్ డిజైన్ చేసిన ఐడెంట్ ల్యాబ్స్ ఈ సినిమాకి కూడా టైటిల్ డిజైన్ చేశారు.కంటెంట్, మార్కెటింగ్ పరంగా క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుండగా, పేపే హై ఇంటెన్సిటీ పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న తరుణంలో కట్టలన్ నిజంగా ఒక గొప్ప సినీ అనుభూతి కావడంలో సందేహమే లేదు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756